

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 20, అక్టోబర్ 2024 | 16 పేజీలు



## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్లు



12 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

8లో..

# బరితెగింపు వెనుక బలమేమిటో.?

- అడ్డగోలుగా వ్యవహరిస్తున్న ఫార్మాకంపెనీలు
- అడ్డ వస్తే అంతు చూస్తామంటున్న కెమికల్ మాఫియా
- భారీ పేలుళ్ళతో పేలుతున్న రియాక్టర్లు
- గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు
- ఉలికి పడుతున్న పల్లెలు
- కాసుల కక్కుర్తిలో జోగుతున్న కాలుష్య నియంత్రణ మండలి
- కంపెనీ నిర్వహకులపై ఎంపీ చామల కిరణ్‌కుమార్ కన్నెర్ర



2 లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** కాసుల కక్కుర్తిలో కాలుష్య నియంత్రణ మండలిలో పనిచేసే కొంతమంది అధికారులు జోగుతున్నారు. ఫలితంగా నిబంధనలను గాలికి వదిలేస్తూ అడ్డదారులు తొక్కుతూ కొన్ని ఫార్మా కంపెనీల నిర్వహకులు బరితెగిస్తున్నారు. ఫలితంగా ప్రజల జీవితాలతో చెలగాటమాడే రసాయన వ్యర్థ పదార్థాలను గుట్టుచప్పుడు కాకుండా బోరు బావుల, మూసీ నదుల్లో, చెరువు కుంటల్లో వదులుతూ భూగర్భ జలాలను పూర్తిగా కలుషితం చేస్తున్నారు.

# గోదాములకే ధాన్యం తరలింపు

- మిల్లులకు ఇవ్వవద్దని ప్రభుత్వం నిర్ణయం
- గోదాములపై అధికారుల ఆరా
- ప్రారంభిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- డిఫాల్ట్ మిల్లులగుర్తింపు
- బోనస్ ప్రకటనతో అధిక ఎకరాల్లో సన్నాల సాగు



2 లో..

**ప్రభాతవార్త, సూర్యాపేట :**

వానాకాలం సీజన్లో సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు కేటాయించకుండా నేరుగా గోదాములకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డిఫాల్ట్ మిల్లర్లకు ధాన్యాన్ని ఇవ్వవద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో సిఎంఆర్ ఇవ్వకుండా పెండింగ్లో మిల్లర్లు ఉంచడంతో ప్రభుత్వం నేరుగా గోదాములకు తరలించాలని నిర్ణయం తీసుకుంది. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో అధికారులు గోదాముల సంఖ్యను సేకరిస్తున్నారు. ప్రస్తుతము వాటిల్లో ఎంత మేరకు ప్రభుత్వ, ప్రైవేటు మిల్లుల ధాన్యం నిల్వ ఉంది తెలుసుకుంటున్నారు. ఈ వానా కాలం సీజన్లో రైతుల నుంచి సేకరించి ధాన్యం ఖాళీగా ఉన్న గోదాముల్లో సరిపోతుందా సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.

# అస్తవ్యస్త పనులతో ప్రమాదాలు



16లో..

- ఇష్టానుసారంగా తవ్వకాలు
- గుంతలు పూడ్చకుండా రోడ్డు మరమ్మత్తులు
- రోడ్డు బాగు చేస్తున్నడంతో దుమ్ములేస్తున్న పట్టించుకోని కాంట్రాక్టర్లు
- నీళ్లు చల్లకుండా రోడ్డు పనులు
- నాసిరకంగా మోరీలు
- రోడ్డునే రీసైక్లింగ్ చేస్తున్న కాంట్రాక్టర్

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల్లో నాసిరకంగా పనులు చేస్తున్నారు. అదే కాకుండా కొన్నిచోట్ల రేగడి బురద ఉన్న రేగడి బురద తీయకుండా దానిపైనే మొరం పోస్తూ రోడ్డు వేస్తున్నారు. వీటిని పరిరక్షించడానికి అక్కడ నేషనల్ హైవే అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టు వారు ఇష్టానుసారంగా రోడ్లు పోస్తున్నారని ఇక్కడి గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేకాకుండా రోడ్డుకు ఇరువైపులా మోరీలు చేపడుతుండడంతో నాసిరకం సిమెంట్‌తో నాణ్యత లేకుండా మోరీలు నచ్చినట్లు చేస్తున్నారు. వేసిన మోరీలు కొన్నిచోట్ల కూలిపోయిన సంఘటన కూడా చోటు చేసుకున్నాయి. నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల కోసం 100 ఫీట్లు ఉండవలసి ఉండగా రోడ్డు మధ్యలో నుండి అటు 50 ఫీట్లు ఇటు 50 ఫీట్లు తీయవలసి ఉన్నప్పటికి కొన్నిచోట్ల 50 ఫీట్ల కంటే తక్కువలోనే మోరీలు పోస్తున్నారని ఇదేమిటని ప్రశ్నిస్తే ఇది...

# బరితెగింపు వెనుక బలమేమిటో.?









### మొదటి పేజీ తరువాయి

దశాబ్దాల తరబడి నుంచి కాలుష్య కోరల్లో చిక్కి విలవిలలాడుతున్న చౌటుప్పల్, భూధాన్‌పోచంపల్లి మండలాల్లోని కెమికల్ ఫ్యాక్టరీలు విస్తరించిన గ్రామాల్లో పల్లె ప్రజానీకం విలవిలలాడుతున్న పట్టించుకునే నాదుడే కరువయ్యారు. ఇటీవల స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో రసాయన వ్యర్ధ పదార్థాలతో పాడు సంపద సైతం గర్భదారణ చేయలేనంత దుస్థితి దాపురించిందని దోతుగూడెం, అంతమ్మగూడెం గ్రామాలకు చెందిన ప్రజలు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సవధానంగా విన్న ఎంపీ తక్షణమే స్పందిస్తూ నిబంధనలను విస్మరిస్తున్న ఫార్మా కంపెనీ యజమాన్యాలపై ఉక్కుపాదం మోపాల్సిందేనంటూ స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. అందిన కాడికి అమ్యాయ్యాలు దండుకుంటూ నిబంధనలను గాలికి వదులుతున్న ఫార్మా కంపెనీల నిర్వహకులతో కాలుష్య నియంత్రణ మండలిలో పనిచేసే కొంతమంది అధికారులు అంటకాగుతున్న వైనంపై స్థానిక ఎంపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ... చౌటుప్పల్, పోచంపల్లి, బీ.బీ.నగర్ మండలాల్లోని కెమికల్ ఫ్యాక్టరీల్లో భారీ పేలుళ్ళ నడుమ రియాక్టర్‌లు పేలుడుతండడతో సమీప గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలను జీవనం కొనసాగించాల్సిన దుస్థితి దాపురించింది. పోచగూడెం, అంతమ్మగూడెం గ్రామాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కెమికల్ ఫ్యాక్టరీల నిర్వాహకులు వ్యర్ధ పదార్థాలను యాదాద్రి జిల్లా పరిధిలోని ఇతర ప్రాంతాల్లో డ్రమ్ముల ద్వారా నిర్మానుష ప్రాంతాలలో వదిలేస్తున్నారు. ఈ రసాయన పదార్దాలతో గడ్డి కింద మూగజీవాలు మృత్యువాత పడుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. ఇటీవల పోచంపల్లి మండలంలోని కొన్ని ఫార్మా కంపెనీల్లో నిబంధనలను విస్మరిస్తూ స్థానిక ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న నిర్వహకులపై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదులు చేసిన విషయం పాఠకులకు విధితమే. చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం తదితర గ్రామాల్లోని కెమికల్ ఫ్యాక్టరీల నిర్వహకులు స్థానిక నేతలు కొంతమందిని మచ్చిక చేసుకుని తాయిలాలను ఎరవేస్తూ నిత్యం ప్రజలకు ప్రాణగండంగా మారిన రసాయన వ్యర్ధ పదార్థాలను భూగర్భంలోకి బోరుబావుల్లోకి వదులుతుండడంతో స్థానిక వ్యవసాయ రైతాంగం పంటలు పండించుకోలేని దుస్థితి దాపురించింది. కాలుష్య నియంత్రణ మండలి అవినీతి కాలుష్యంలో మునిగి తేలుతుంది. నిబందనలను పాతరేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఫార్మా కంపెనీ నిర్వహకులపై ఉక్కుపాదం మోపాల్సిన పీసీడీ శాఖ అక్రమ సంపాదన వైపు మొగ్గు చూపుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫలితంగా కెమికల్ మాఫియా ఆగడాలకు చౌటుప్పల్, పోచంపల్లి మండలాల్లో అడ్డు, అదుపు లేకుండా పోయింది. ఎవరన్న అడ్డు వస్తే అంతు చూస్తామంటూ కెమికల్ మాఫియా బెదిరింపులకు పాల్పడే స్థాయిలో ఉన్నారంటే ఇక్కడి అధికారుల కొట్టొచ్చింది అనడానికి నిలువెత్తు నిదర్శనం. డిశంబర్ 12,2021న యాదగిరిగుట్టమండలం రామోజీపేట గ్రామంలోని ఒక కెమికల్ కంపెనీల్లో ఒక్కసారిగా రియాక్టర్ పేలిపోవడంతో అక్కడి స్థానిక ప్రజానీకం తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోచంపల్లి మండలంలోని ఒక కెమికల్ ఫ్యాక్టరీలో కాల్‌వెంట్ రీసైక్లింగ్ చేస్తున్న సమయంలో రియాక్టర్ పేలిపోయింది. అలాగే బీబీ నగర్ మండల పరిధిలోని మరొక కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంబవించినప్పటికి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానిక ప్రజానీకం ఊపిరి పీల్చుకుంది. నిత్యం చౌటుప్పల్, పోచంపల్లి, బీ.బీ.నగర్ మండలాల పరిధిలోని ఏదో ఒక రసాయన కంపెనీల్లో తరుచూ ప్రమాదాలు సంబవిస్తున్న ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన కాలుష్య నియంత్రణ మండలి అటువైపు కన్నెత్తి చూడకపోతుండడం పట్ల అనేక అనుమానాలు తావిస్తున్నాయి. ప్రమాదకరమైన రసాయన రంగులను అక్రమంగా మూసినదిలో వదిలేస్తున్న ఆరు ఫార్మా కంపెనీలను మూసివేస్తూ కాలుష్య నియంత్రణ మండలి ఉత్తర్వులు జారీ చేసినా అందుకు బాధ్యులైన ఉద్యోగులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఫార్మా కంపెనీల ఆగడాలకు రోజు రోజుకు పెరిగిపోతున్నాయే తప్ప తగ్గడం లేదు. నీటి కాలుష్యం చట్టంలోని సెక్షన్ 33ఏ కాలుష్య నియంత్రణ మండలి చట్టంలోని సెక్షన్ 31ఏ కింద నిబంధనలను విస్మరిస్తున్న కంపెనీ నిర్వహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నప్పటికి కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులోనే జోగుతున్నారు. పోచంపల్లి మండలంలోని ఆర్కే గుట్టకు సమీపంలో మూసీ నదిలో కెమికల్ రసాయన వ్యర్థాలను ట్యాంకర్ ద్వారా వదులుతుండడగా స్థానిక పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నా కాలుష్య నియంత్రణ మండలి మాత్రం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టకపోతుండడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. నగర శివారులో కెమికల్ ఫ్యాక్టరీలో రసాయన వ్యర్ధ పదార్థాలను యాదగిరిగుట్ట పీఎస్ పరిధిలోని దాచారం గ్రామంలో మోటకొండూర్ మండలం అంబనవోలు రెవెన్యూ శివారులో గుండాల మండలం అనంతారం రెవెన్యూ శివారులో బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామ శివారులో గల నిర్మానుషమైన ప్రాంతాలలో ప్రాణంతకమైన రసాయన వ్యర్ధ పదార్థాలను వదిలేసే సంఘటనలపై స్థానిక పోలీసులు కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

## అక్రమార్కులపై కొరడా ఝులిపించాల్సిందే .. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



నిబంధనలను గాలికి వదిలేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఫార్మా కంపెనీల నిర్వహకులపై కొరడా జలిపించాల్సిందేనని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పోచంపల్లి మండలంలోని గోచిగూడెం, అంతమ్మగూడెం గ్రామాల్లోని కొన్ని కెమికల్ కంపెనీలు నిబంధనలకు పాటించకుండా రసాయన పదార్థాలను సమీపంలో గల చెరువుల, కుంటల్లో వదిలేస్తున్న సంఘటనలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులను కోరారు.

# గోదాములకే ధాన్యం తరలింపు

### మొదటి పేజీ తరువాయి

గోదాములను తనిఖీ చేస్తున్నారు. పూర్తిస్థాయి సమాచారాన్ని కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి పంపనున్నారు. జిల్లాలో వానాకాలం సీజన్‌లో 4.72 లక్షల ఎకరాల్లోరైతులు వరి సాగు చేశారు. ఇందులో 3.79 లక్షల ఎకరాల్లో సన్నాలు, 93 వేల ఎకరాలలో దొడ్డు ధాన్యం సాగు చేశారు. 10.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సుమారు 1,7,200 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ధాన్యాన్ని మిల్లర్లకు సీఎంఆర్ ఇవ్వకుండా నేరుగా గోదాములకు తరలించేందుకు నిర్ణయించారు. తేమ శాతాన్ని 17 నుండి 14 శాతానికి తగ్గించాలని, సన్నధాన్యంలో నూక ఎక్కువగా ఉంటుందని పలువురు మిల్లర్లు అంటున్నారు. కస్టోడియల్ బిల్లింగ్, రవాణా చార్జీలు పెంచాలని, క్వింటా ధాన్యానికి 300 రూపాయలు పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మిల్లర్లకు సన్నధాన్యం ఇవ్వవద్దని ప్రభుత్వము నిర్ణయించింది. సూర్యాపేట జిల్లాలో 11 గోదాములను అధికారులు పరిశీలించారు. వాటిల్లో ఎన్ని మెట్రిక్ టన్నుల ధాన్యం ఉంచవచ్చు నిర్ణయించారు. ఖాళీ స్థలం ఏ మేరకు ఉందో తనిఖీ చేశారు. జిల్లాలో తుంగతుర్తి, గరిడేపల్లి, మఠంపల్లి, నంద్యాలవారి గూడెం, నూతనకల్, సూర్యాపేట, సింగారం, శాంతినగర్, హుజూర్‌నగర్, సీతారాంపురం, బాలాజీనగర్‌లలో గోదాములు ఉన్నాయి. ఈ గోదాముల్లో 1,84,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఉంచవచ్చని అధికారులు అంటున్నారు. ఏఏ గోడంలో ఎన్ని మెట్రిక్ టన్నుల ధాన్యం కెపాసిటీ ఉందో అధికారులు ఆరా తీసి అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గోదాముల ముందు ఖాళీ స్థలాన్ని కూడా పరిశీలించారు. జిల్లాలో 1,84,000 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల సెంట్రల్వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 1, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 2, అగ్రికల్చర్ మార్కెటింగ్ కమ్యూనిటీ గోదావరి 5, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో నడిచే ప్రైవేటు గోదాములు 3 అన్ని కలిపి 11 గోదాములు ఉన్నాయి. ఈ గోదాముల్లో ఎంత కెపాసిటీ మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకోవచ్చు అధికారులు నిర్ణయించారు. అంచనాలకు మించి సన్న రకం ధాన్యం వస్తే కొంత మేరకు సమస్య ఉత్పన్నం కానుంది. సన్న ధాన్యాన్ని మిల్లులకు కేటియించేది లేదని మంత్రివర్గ ఉప సంఘం స్పష్టం చేయడంతో మిల్లర్లు నోరు మెదపడం లేదు. గతంలో సిఎంఆర్ బకాయిలు చెల్లించకుండా డిఫాల్టర్లుగా ఉన్న మిల్లులకు ధాన్యం కేటాయింపు విషయంలో అత్యంత జాగ్రత్త పడుతున్నారు. ఇదే జరిగితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వంద మిల్లులకు పైగా ధాన్యం కేటాయింపులు జరిగే అవకాశం కనిపించడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు చేస్తున్న మిల్లులు 196 ఉన్నాయి. సీఎంఆర్ బియ్యం ఇచ్చే విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం చేస్తుండడంతో కోట్ల రూపాయలు విలువ చేసే బియ్యం మిల్లర్ల వద్ద ఉండిపోయింది. దీంతో పౌరసరఫరాల శాఖకు నష్టం జరిగింది. అయితే సీఎంఆర్ ఇవ్వాలని మిల్లర్లకు ప్రభుత్వము గడువు ఇచ్చింది. నోటీసులు జారీ చేశారు. పలువురు మిల్లర్లపై కేసులు కూడా పెట్టారు. అయినప్పటికి మిల్లర్లు నేటికీ సీఎంఆర్ బకాయిలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వము మిల్లర్లు నేటికీ సిఎంఆర్ బకాయిలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వము మిల్లర్లకు సన్నరకనం ధాన్యాన్ని ఈ వానాకాలం సీజన్లో కేటాయించేది లేదని ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వము దృష్టి సారించి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. నల్లగొండ జిల్లాలో సీఎంఆర్ భాగస్వామ్యం అవుతున్న బిల్లులు 196 ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 85, సూర్యాపేట జిల్లాలో 64, యాదాద్రి భువనగిరిజిల్లాలో 47 మిల్లులు ఉన్నాయి. సన్నరకం ధాన్యాన్ని గోదాములకు తరలిస్తే దొడ్డురకం ధాన్యం కేటాయింపులకు ఇబ్బందులు ఉండవని అధికారులు పేర్కొంటున్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మిర్యాలగూడ గిరిజన గురుకులంలో..
# క్రిమిసంహారక మందు తాగి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

-బాలిక పరిస్థితి విషమం నల్లగొండ అసుపత్రికి తరలింపు

**మిర్యాలగూడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త** మిర్యాలగూడ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం రాత్రి కలకలం చోటు చేసుకుంది. 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న బాలిక క్రిమిసంహారక మందు తాగి అత్మహత్యాయత్నాకి పాల్పడడంతో గమనించిన గురుకుల సిబ్బంది హుటాహుటిన మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం నల్లగొండ జిల్లా కేంద్ర అసుపత్రికి తరలించి వైద్య సేవలందిస్తున్న ఘటన చోటు చేసుకుంది. దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సాత్‌తండాకు చెందిన బాలిక మిర్యాలగూడ గురుకుల పాఠవాలలో 9వ తరగతి విద్యనభ్యసింది. దసరా సెలవుల అనంతరం విద్యార్థిని తండ్రి పాఠశాలలో శుక్రవారం మద్యాహ్నాం సమయంలో వదిలి వెళ్లాడు. సాయంత్రం 6గంటల సమయంలో తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు విద్యార్థిని పాఠశాల సిబ్బందికి తెలుపగా వెంటనే అసుపత్రికి తరలించారు. పరిశీలించిన డాక్టర్లు క్రిమిసంహారకమందు తాగినట్లు గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెగురైన చిక్సితం కోసం నల్లగొండ జిల్లా అసుపత్రికి రాత్రి 8ంటల సమయంలోతరలించారు. ప్రస్తుతం విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అత్మహత్య గల కారణాలు తెలియరాలేదు. విషయం తెలుసుకున్నగురుకులాల అర్‌సిఓ అగస్టన్ పాఠశాలకు చేరుకొని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్‌సిఓ, పాఠశాల ప్రిన్సిపల్ సరితమాట్లాడుతూ విద్యార్థిని కళ్లు తిరుగున్నాయని, కడుపునొప్పితో బాధపడుతున్నట్లు చెప్పగా వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అక్కడ స్టాప్ నర్సు ని పిలిచి చూపించగా విద్యార్థిని పురుగుల మందు తాగినట్లు తెలపడంతో ఏరియా అసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతున్న విద్యార్థిని వద్దే ఉండి పరిస్థితి పర్యవేక్షించినట్లు వారు తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ తమకుమార్తెని పాఠశాలకు పంపి వచ్చే వరకు మాకు మా పాపా వద్ద ఎలాంటి పురుగుల మందు వాసన రాలేదని, వేముఇంటికి వచ్చాక మీ అమ్మాయి అరోగ్యం బాగాలేదు అని








సిబ్బంది తెలుపగా అక్కడికి వెళ్లి మా అమ్మాయిని అడుగగా మొదటగా నాన్నమ్మ ఇంట్లో మందు తాగాను అని తర్వాత మళ్లీ పాఠశాలలోనే పురుగుల మంతు తాగాని తన తల్లికి చెప్పినట్లు వారు తెలిపారు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు అసుపత్రికి చేరుకొని బాలికకు మెరుగైన వైద్యం నల్లగొండకు తరలించారు. కాగా విద్యార్థిని బ్యాగులోతాను రాసిన ఓ లవ్‌లెటర్ లభ్యమైనట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని సిఐ పి.నాగార్జున తెలిపారు.

**ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి: జిల్లా కార్యదర్శి శంకర్**

మిర్యాలగూడ గిరిజన గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న ఓ విద్యార్థిని అత్మహత్యకు పాల్పడిన విషయమై సమగ్ర విచారణచేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో విద్యార్థులకు మనోధైర్యం కల్పించాలన్నారు.

# వెంకిర్యాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

: కోమటిరెడ్డి చంద్రారెడ్డి


**బీబీనగర్, అక్టోబర్ 19 పభాతవార్త** బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని, దొడ్డు ధాన్యంకు సైతం రూ.500ల బోనస్‌ను అందజేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వెంకిర్యాల గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామశాఖ 9వ మహాసభ సీనియర్ నాయకులు సయ్యద్ ఉమర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వెంకిరా ్యల గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్రానికి గత పది రోజుల నుంచి భారీ ఎత్తున ధాన్యం చేరుకుందని, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అనంతరం వెంకిర్యాల గ్రామ శాఖ నూతన కమిటీ కార్యదర్శిగా మాదారం శివకుమార్‌ను ఏకగ్రీవంగా




ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు చింతల సుబ్బారెడ్డి, కౌడె పర్వతాలు, యాకరి లింగం, మేకల ఆంజనేయులు, రాజమణి, బర్ల సత్తమ్మ, చిలుగురాజు లక్ష్మణ్, మడుపు నర్సింహా తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, అక్టోబర్ 19 పభాతవార్త*



చౌటుప్పల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రాజీవ్ స్మారక భవన్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సమకూర్చిన ఆర్థిక సహాయాలను శనివారం ఆ పార్టీ నాయకులు ఆయా కుటుంబాలకు అందజేశారు. నేలపట్ల గ్రామానికి చెందిన శ్రీరాముల లోకేశ్వరీకి మంజూరు చేసిన రూ.15 వేలు, తాళ్లసింగారంకు చెందిన బత్తుల నర్సింహాకు రూ.15 వేల ఆర్థిక సహాయాలను ట్రస్టు కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నర్సింహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల నర్సింహా, మాజీ సర్పంచు గుండు మల్లయ్యగౌడ్, పాలమాకుల యాదయ్య, తడక వెంకటేశం, కోడెం రాములు, పబ్బు మహేష్, గుర్రం శ్రీనివాస్, గుండు సురేష్, శేఖర్, గుర్రం శ్రీరాములు, లింగం, వెంటకేశం, తాళ్లసింగారం మాజీ సర్పంచు సుర్వి నర్సింహాగౌడ్, దొనకొండ కృష్ణ, బాలయ్య, లచ్చయ్య, నర్సింహా, కిష్టయ్య, మహేష్ తదితరులున్నారు.

# జాతీయ సహాయ శిబిరానికి ఎంపికైన సైనిక్ స్కూల్ ప్రోగ్రాం అధికారిణి

*బీబీనగర్, అక్టోబర్ 19 పభాతవార్త*



తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక మహిళా డిగ్రీ కళాశాల బీబీనగర్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥కె.స్రవంతి జాతీయ సహాయ శిభిరం-2024కు మహాత్మాగాంధీ యునివర్సిటీ తరపున కంటింజెంట్ లీడర్‌గా ఎంపికయ్యారు. ఇదే కళాశాలలో బిఎ తృతీయ సం.రం చదువుతున్న ప్రతిభ సైతం శిబిరాన్ని ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా॥నిరూప తెలిపారు. ఈ మేరకు శిబిరానికి ఎంపికైన వారిని కళాశాలలో అభినందించారు. ఈ నెల 22 నుంచి 31వ తేదీ వరకు ధర్మశాల, హిమాచల్‌ప్రదేశ్‌లోని అటల్ బిహారి వాజ్‌పాయి పర్వతారోహణ శిక్షన సంస్థలో పర్వతారోహణ, పారాగ్లైడింగ్, రివర్ రాఫ్టింగ్ తదితర సహాస కార్యక్రమాల్లో శిక్షణ పొందుతారని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# ధర్మోజిగూడెం వద్ద తప్పిన పెను ప్రమాదం

*చౌటుప్పల్, అక్టోబర్ 19 పభాతవార్త*



చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం స్టేజి సమీపంలో ఉన్న వినాయక ఆలయం వద్ద జాతీయ రహదారిపై శనివారం పెను ప్రమాదం తప్పింది. అతి వేగంగా వచ్చిన కారు డివైడర్‌కు ఢీకుని ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ఫల్టీ కొట్టడంతో అందులో ఉన్న ఒక్కరికి తీవ్ర గాయాలకు గురి కాగా వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

# పిడుగుపాటుకు పాడి గేదే మృతి

*తుంగతుర్తి 19 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో పిడుగుపాటుకు పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రావులపల్లి గ్రామానికి చెందిన తాడూరి సోమయ్య గేదేను తన ఇంటి సమీపంలో ఉన్న చెట్టుకు కట్టేశారు. ప్రమాదవశాత్తు పిడుగుపాటు పడడంతో రూ.70 వేల విలువ చేసే గేదె మృతి చెందింది. దీంతో తమను ఆదుకోవాలంటూ బాధితుడు పేర్కొన్నారు.

# పిడుగుపాటుకు వ్యవసాయ కూలీ మృతి

*మిర్యాలగూడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త*



విధి అ కుటుంబాన్ని వెంటాడింది..ఐదేళ్ల క్రితం తండి మృతి చెందగా, నేడు పిడుగు రూపంలో తల్లిని బలి తీసుకోవడంతో. చిన్నారులు అనాధలుగా మారిన ఘటన అడవిదేవులపల్లి మండలం బాలాజీతండాలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాలాజీతండాకు చెందిన జటావత్ నాగమణి(35) బాలంపల్లి గ్రామ శివారులో మిరప చేనులో కూలీ పనులనిమిత్తం వెళ్లగా వర్షం రావడంతో చెట్టు కిందకు వెళుతున్న సమయంలో పిడుగు పడడంతో తీవ్ర విద్యుత్ ఘాతానికి గురైఅక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలున్నారు. ఐదేళ్ల క్రితం తండ్రి, ఇప్పుడు తల్లి మరణించడంతో వారు అనాధలుగా మారారని కుటుంబ సభ్యులు, బంధువులు రోధిస్తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని పిల్లలను అదుకోవాలని పలువురుగ్రామస్తులు కోరుతున్నారు.

# ఎనిమిది కాళ్లు, రెండు చేతులతో వింత గొర్రె పిల్ల జననం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో ఓ వింత గొర్రె పిల్ల జన్మించింది. గ్రామానికి చెందిన ముక్కెర్ల యాదమల్లు అనే గొర్రెల కాపరి గొర్లను పెంచుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆయన గొర్రెల మంలో ఓ గొర్రె శనివారం ఎనిమిది కాళ్లు, రెండు చెవులతో గొర్రె పిల్లకు జన్మనిచ్చింది. పుట్టిన కాసేపటికి ఆ గొర్రె పిల్ల చనిపోయిందని యజమాని తెలిపారు. వింత గొర్రె పిల్ల జన్మించడంతో చూసేందుకు గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. ఈ ఘటనపై పశువైద్యాధికారి అనిల్ రెడ్డిని సంప్రదించగా జన్యు లోపంతో ఇలాంటి ఘటనలు అరుదుగా జరుగుతాయని వెల్లడించారు.

# కార్మికులకు వేతనాలు పెంచండి

-సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు



**మునగాల ప్రభాతవార్త:** నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతునందున కార్మికుల కొనుగోలు శక్తి పడిపోతున్నందున ప్రభుత్వాలు వెంటనే ధరలు నియంత్రించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనం నందు అనంతు మైసయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో సీఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని, కింది స్థాయిలో వేధింపులు ఆపాలని, దీర్ఘకాలికంగా గ్రామ పంచాయతీ కార్మికులు అనేక పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించ నందున నవంబర్ 5, 6 తేదీలలో దీక్షలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనో ఛార్జీలు పెంచాలని, పెండింగ్ బిల్లులను ఇవ్వాలని, గుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని ఇబ్బందులు పడలేక ఆందోళన చెందుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎగుమతి దిగుమతులను రవాణా చేయటంలో హమాలీ ట్రాన్స్పోర్ట్ కార్మికులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ఆర్థిక ఆరోగ్య భద్రత లేదని, వారికి ప్రభుత్వము ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కొత్త కార్డులకు అవకాశం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న క్లైమూలను పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలని అన్నారు. ఆశ వర్కర్లకి పరితోషకాలు పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, డి.నాగరాజు, ఎన్.శేఖర్, కె.వీరబాబు, నాగార్జున, సత్యనారాయణ, కోటయ్య, రామకోటి, సిహెచ్.లింగయ్య, ఎస్.నాగరాజు, షేక్ నభి సాహెబ్, ఎం.వెంకన్న, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సేవకు దక్కిన గుర్తింపు

కోదాడ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ తొలి నాళ్ళ నుండి పార్టీ అభివృద్ధిలో శక్తివంచన లేకుండా కృషి చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోదాడ పట్టణ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావును తెలంగాణ ప్రభుత్వం జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలు అన్నారు. శనివారం జిల్లా గ్రంధాలయాల చైర్మన్‌గా ప్రభుత్వ నియమించిన వంగవీటి రామారావు ని శాఉలవాలతో, పూలమాలలతో సత్కరించారు. అనంతరం మాటా ్లడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధి కోసం కృసి చేసిన ప్రతి కార్యకర్తకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు తగిన ప్రాతినిధ్యం ఇస్తారని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు కార్యకర్తలను కాపాడు కోవడంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఎప్పుడు ముందుంటారన్నారు. కోదాడ నియోజకవర్గ నాయకుడికి జిల్లా గ్రంధాలయాల చైర్మన్‌గా అవకాశం కల్పించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేగ శ్రీధర్, గుడుగుంట రఘు, జగినీ ప్రసాద్, గుడుగుంట్ల సాయి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కోదాడ ప్రభాతవార్త:



మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ పద్మ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర రూ.2320లతో పాటు క్వింటాలకు రూ.500 అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్ రావు, పుల్లయ్య, శ్రీరామ్ శెట్టి శ్రీనివాసరావు, చంద్రమౌళి, సొసైటీ సీఈవో మంద వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, నాయకులు ఈర్ల సీతారాంరెడ్డి, నరసింహారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లకు పెన్సింగ్ ఏర్పాటు చేయాలి

నడిగూడెం,అక్టోబర్19,ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లకు పెన్సింగ్ లేకపోవడంతో ప్రమాదకరంగా తయారయ్యాయి. యేండ్ల తరబడి ట్రాన్స్ ఫార్మర్‌లను రహదారుల పక్కన జిన్నెలపై ట్రాన్స్ ఫార్మర్‌లను ఏర్పాటు చేసి పెన్సింగ్ కొట్టకపోవడంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఎక్కువగా వేసవికాలంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. వ్యవసాయ పొలాల్లో మేత మేసేందుకు గేదెలు, పశువులు, వెళ్తున్న క్రమంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లకు పశువులు తగిలి మృత్యువాత పడుతున్నాయి. పలువురు వ్యక్తులు ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు పెన్సింగ్ ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి పెన్సింగ్ ఏర్పాటుకు సంబంధించి మెటీరియల్ రాకపోవడంతో ఏర్పాటు చేయకలేకపోతున్నామని సంబంధిత అధికారులు అంటున్నారు. ఇప్పటికైనా పెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## దళితులపై దాడి చేయడం అమానుషం

చిలుకూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :



మండలంలోని బెతవోలు గ్రామంలో దసరా పండుగలో బాగంగా తెపోత్సవ కార్యక్రమంలో దళితులైన ఎఆర్ కానిస్టేబుల్ మరియు అతని కుటంబం పై పలువురు వ్యక్తులు దాడి చేయడం అమానుషం అని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం బెతవోలు గ్రామంలో ఉన్నటువంటి వరకుమార్ కుటంభాని పరామర్శించి మాట్లాడారు.ధర్మ సమాజ్ పార్టీ అధినాయకుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ అదేశానుసారం పరామర్శించినట్లు తెలిపారు. అక్రమంగా అరెస్టు అయిన బాదితులు ఎఆర్ కానిస్టేబుల్ కుటంబాన్ని విడుదల చేసి న్యాయం చేయాలన్నారు. సంఘటనపై పూర్తి విచారణ జరిపించి నిందుతులకు శిక్ష పడేలా పై అధికారులు చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ విజయరామరాజు, సైదులు, బాస్కర్, అంబేద్కర్, దళిత ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**కోదాడ టౌన్ ప్రభాతవార్త:** పీడీఎస్‌యు అర్ధ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాగా ఉన్నత పాఠశాలలో రిగే ఆ సంఘ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. స్థానిక ఎమ్మెస్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘ నాయకులు రాయపూడి చిన్ని పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్యా విధానాలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారానికి పిడిఎస్సు తమ వంతు పాత్రను పోషించిందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం ప్రధాన వక్తగా పాల్గొంటున్నటులన వారు తెలిపారు.




## కాజ్వే మరమ్మత్తులు చేపట్టాలి

నడిగూడెం,అక్టోబర్19,ప్రభాతవార్త :

మండలంలోని రత్నవరం గ్రామ రహదారిపై చెరువు అలుగుపై నిర్మించిన కాజ్వే దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షాలు కురిసినప్పుడెల్లా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం ఈ కాజ్వే గుండా వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. మండలంలోని వివిద గ్రామాలకు, కోదాడ, సూర్యాపేట, తదితర పట్టణాలకు కూడా వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండి ఈ రహదారిపై కాజ్వే దెబ్బతినడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. ఇప్పటికి భారీ వాహనాలు ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. కాజ్వే నిర్మించిన కొద్ది కాలానికే దెబ్బతిన్నది. తాత్కాలిక మరమ్మత్తులు జరిపినప్పటికి ప్రయోజనం లేకుండా పోతుంది. ప్రమాదాలు చోటుచేసుకోక ముందే కాజ్వే మరమ్మత్తులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తీర్చాలి

నడిగూడెం,అక్టోబర్19,ప్రభాతవార్త :

మండలంలోని రత్నవరం గ్రామం నుంచి తెల్లబెల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణంలో జాప్యం చేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కంకర తేలి గుంటలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో బీటీ రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతుంది. గతంలో పలువురు ఆందోళనలు చేపట్టినప్పటికి ఫలితం లేకుండా పోయింది. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో వాహనాలు గ్రామాలకు ప్రయాణిస్తుంటాయి. గత రెండేండ్లుగా బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టకుండా వదిలేయడంతో కంకర తేలి గుంటలు పడి పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. ద్విచక్రవాహన చోదకులు కింద పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అధికారులు వెంటనే స్పందించి బీటీ రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా వంగవీటి రామారావు

కోదాడ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూర్యాపేట జిల్లా గ్రంధాలయాల చైర్మన్‌గా కోదాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగవీటి రామారావుని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ.. తన నియమాకానికి కృషి చేసిన మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీ, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో గ్రంధాలయాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసి, మునుపెన్నడు లేని విధంగా గ్రంధాలయాలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

## తెలుగు భాషపై క్విజ్ పోటీలు




**కోదాడ టౌన్ ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ బాగా ఉన్నత పాఠశాలలో శనివారం తెలుగు భాషపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మార్కండేయులు మాట్లాడుతూ.. క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులలో తెలుగులో భాషపై పట్టుతో పాటు వ్యాకరణ పరిజ్ఞానం దీంతో భాష భాషాభివృద్ధి సాధించడంతోపాటు భవిష్యత్తులో పోటీ పరీక్షలలో సులభంగా ఉత్తీర్ణత సాధించవచ్చు అని తెలిపారు. పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.




# రుణమాఫీపై మాటతప్పిన సర్కారు






### కాంగ్రెస్‌పై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ధ్వజం

**కట్టంగూర్,అక్టోబర్ 18,ప్రభాతవార్త** రైతు రుణమాఫీపై కాంగ్రెస్‌పార్టీ సర్కారు మాటతప్పిందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ధ్వజమెత్తారు. శనివారం కట్టంగూర్ మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీపై పక్షపాత ధోరణిని అవలంభిస్తోందని, రైతులకు ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రూ. 2లక్షల వరకు రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దగాపూరితమైన మాటలతో దొంగ మాటలతో మోసపూరితమైన మాటలతో అధికారంలోకి వచ్చిందని, పది మాసాలపైనా కూడా ఇంతవరకు రుణమాఫీ చేయాలేదని విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచైనా రుణమాఫీ అయ్యేలా బిఆర్ఎస్ ఆధ్వర్యం లో పోరాటాలు చేపట్టి రైతులకు అండగా ఉంటామని ఈసందర్భంగా చిరుమర్తి వెల్లడించారు. ప్రభుత్వం ఎలాంటి షరతులు,కొర్రీలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసేవరకు రైతుల పక్షాన ఉండా పోరాటాలు చేస్తామని ఈసందర్భంగా చిరుమర్తి వెల్లడించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి తక్షణమే రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీపై అవలంభిస్తోన్న పక్షఫాత ధోరణిని నిరసిస్తూ ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టిందని, బిఆర్ఎస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ధర్నా అనంతరం మాజీ ఎమె మ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా వెళ్లి మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్‌కు రైతు సమస్యలపై, రుణమాఫీపై వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ సర్పంచు లు వడ్డె సైదిరెడ్డి,గుర్రం సైదులు,పిన్నపురెడ్డి నర్సిరెడ్డి,పనస సైదులు, దాసరి సంజయ్, నాయకులు గాజుల బుచ్చమ్మ, మంగదుడ్ల వెంకన్న, పెద్ది ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నర్సింహగౌడ్, షేక్ జానిపాష, వడ్డె ఎసి సైదిరెడ్డి, నకిరెకంటి నర్సింహ, శ్రీధర్, ఇప్పలపల్లి శ్రీను,అంతటి శ్రీను, పోగుల అంజయ్య,రెడ్డిపల్లి మనోహర్, చెవుగోని జనార్ధన్, యర్కల మల్లేష్‌గౌడ్,పెద్ది మల్లేష్‌గౌడ్, పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మండల స్వామి మృతికి సంతాపం

*నల్లగొండ, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*



ప్రముఖ కవి, కథకుడు, సాహిత్య విమర్శకుడు డాక్టర్ మండల స్వామి మృతి తెలుగు సాహిత్యానికి తీరనిలోటని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అన్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన డాక్టర్ మండల స్వామి ఇటు సాహిత్యంలోనూ విద్యారంగంలోనూ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన మండల స్వామి అనేక ప్రక్రియల్లో రచన చేశారని ఆయన సాహిత్యం వెలుగులోకి రావలసిన అవసరం ఉందన్నారు. డాక్టర్ మండల స్వామి నల్లగొండ జిల్లా గ్రామ నామాలపై విశేష పరిశోధన చేశారని అది భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. డాక్టర్ స్వామి మృతి పట్ల సాహితీ వేత్తలు డాక్టర్ సాగర్ల సత్తయ్య, బండారు శంకర్, డాక్టర్ కనకంటి రామకృష్ణ, మునాసు వెంకట్, డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, పున్న అంజయ్య, డాక్టర్ ఉప్పల పద్మ, అంబటి వెంకన్న, మాదగాని శంకరయ్య తదితరులు సంతాపం ప్రకటించారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేత

*చౌటుప్పల్, అక్టోబర్ 19 పభాతవార్త*

మనస్సు.. మేధస్సుల సమానమైన అభివృద్దే అసలు సిసలైన విద్యా అని విశ్రాంత మండల విద్యాధికారి ఎంఎస్.కృష్ణమూర్తి అన్నారు. చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1978-79 పదో తరగతి పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో 2023-24లో అత్యంత ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు అభినందనోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నె శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ గురువు అంటే బోధించేవాడు కాదు.. హెచ్చరిస్తూ తట్టి లేపేవాడు గురువు అన్నారు. విద్యార్థులు సైతం అంకిత భావంతో విద్యను అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా 2023-24లో 10వ తరగతిలో ప్రతిభ కనపర్చిన అత్యధిక మార్కులు సాధించిన ముత్యాల



పల్లవి(10వ తరగతి)కి సిద్దార్థి పురస్కారం, కడమంచి మానసకి శ్రీ విద్యా పురస్కారంను, మఠం భవానీలకు పరస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల కమిటీ చైర్మన్ పాలకుర్ల సత్తమ్మ, పూర్వ విద్యార్థులు బడుగు శ్రీరాములు, అంబటి ప్రమీల, కళ్లెం అంజిరెడ్డి, చింతల కరుణాకర్‌రెడ్డి, కర్నాటి సత్యనారాయణ, బొబ్బిళ్ల వెంకటేశ్వర కుమార్, దొమ్మాటి యాదగిరిరెడ్డి, కొండ లక్ష్మణ్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక

*కట్టంగూర్,అక్టోబర్ 18,ప్రభాతవార్త*



మండలకేంద్రానికి యువజన కా ంగ్రెస్‌పార్టీ నాయకుడు పెద్ది మహేష్‌గౌడ్ శనివారం ఆపార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా మహేష్‌గౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి తరాల బలరామ్,నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ,పెద్ది ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్,అంతటి శ్రీను, పోగుల అంజయ్య,రెడ్డిపల్లి మనోహర్,చెవుగోని జనార్ధన్, యర్కల మల్లేష్‌గౌడ్,పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీత పనివారుల సంఘం వార్షికోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 19 పభాతవార్త*



గీత పనివారుల సంక్షేమమే లక్ష్యంగా మాజీ ఎంపి స్వర్గీయ బొమ్మగాని ధర్మభిక్షం పాటుపడ్డారని గీత పనివారుల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరిగౌడ్ అన్నారు. గీత పనివారుల సంఘం 67వ వార్షికోత్సవ వేడుకలను శనివారం నారాయణపురంలో ఘనంగా నిర్వహించారు. ధర్మభిక్షం విగ్రహం వద్ద సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ధర్మభిక్షం ఆధ్వర్యంలో గీత పనివారుల సంఘం ఆవిష్కరించబడిందని, నాటి నుంచి అనేక పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగుదాల సత్తయ్య, పాలకుర్ల యాదయ్య, వీరమల్ల యాదయ్య, బద్దం యాదయ్య, నీళ్ల గాలయ్య, సుర్వి నర్సింహ, సుర్వి ముత్యాలు, కిష్టయ్య, పెద్దగోని విష్ణు, బద్దం బాలరాజు, నీళ్ల యాదయ్య, బొడిగె యాదయ్య, నర్సింహ, చంద్రయ్య, సత్తయ్య, రాజు, ధశరథ, రఘు, అబ్బయ్య, జంగయ్య, భిక్షం, ఇస్తారి, మల్లేశం తదితరులున్నారు.

## సాగర్‌లో ఉద్యమకారుల ప్రశంసా పత్రాలను అందజేసిన జానకిరెడ్డి

*నాగార్జునసాగర్ 19 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితి జానకిరెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు జానకిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్‌లో జానకిరెడ్డి నివాసంలో సాగర్ ఉద్యమకారులకు ప్రశంస పత్రాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జానకిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మెనిఫెస్టోలో పొందుపరిచి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట కు కట్టుబడి ఉద్యమకారులకు న్యాయం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డారని వారిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ ఐదవ వార్డు కౌన్సిలర్ రమేష్‌జి, నరసింహారెడ్డి, వెంకోజి, మధు, చంద్రమౌళి నాయక్, కొండలు, సత్యనారాయణ (ఉక్కు)పాల్గొన్నారు.



## పాఠశాలకు విరాళం అందజేసిన లింగమయ్య

*డిండి, అక్టోబర్ 18 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు తన తండ్రి, మాజీ వార్డుసభ్యులు దివంగత కటికర్ల చెన్నయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, జర్నలిస్టు కటికర్ల లింగయ్య రూ.ఐదువేలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావుకు అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, మధ్యాహ్న భోజన ప్లేట్లు,గ్లాసులు అందించేందుకు ఈ సహాయాన్ని అందజేసినట్లు లింగయ్య వెల్లడించారు. ఈసందర్భంగా లింగమయ్య ను పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో స్థానికులు మాడుగుల జంగయ్య,కటికర్ల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శిపై అధికారుల విచారణ



మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త: మండలంలోని ఖుదాబక్షిపల్లి గ్రామస్తుల మూకుమ్మడి ఫిర్యాదు మేరకు శనివారం మర్రిగూడ ఎంపిడివో మున్నయ్య ఆధ్వర్యంలో ఎంపివో రవికుమార్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి నక్క పార్వతమ్మపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు.గ్రామస్తులు పార్టీలకు అతీతంగా గ్రామ కార్యదర్శిపై పలు అంశాలు ప్రస్తావిస్తూ చేసిన అరోపణలపై అధికారులు విచారణ నిర్వహించారు.విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ ,సమయపాలన పాటించకుండా విధులను నిర్వహించడం లేదన్న అభియోగం మేరకు అధికారులు గ్రామస్తుల సమక్షంలో విచారణ నిర్వహించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటించకుండా బ్రతికి ఉన్న నకిరేకంటి యాదమ్మపై మరణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేసిందని, ధ్రువీకరణ పత్రాలపై అవకతవకలుచేస్తూ ఇండ్ల టాక్సీ చేయడంలో అలసత్వం, అవకతవకల ప్రదర్శిస్తూ ఇదేమని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడు తుండటంతో గ్రామస్తులు గతంలో ఆమెపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదేవిదంగా గ్రామంలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదని గ్రామస్తులు ఆరోపించారు.వారి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన అధికారులు గ్రామ పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకుని నివేదిక అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు తదుపరి చర్యలు చేపట్ట నున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో దూసరి పాండు గౌడ్, పోతురాజు ఆంజనేయులు, ఎండి జావీద్, బూడిద సురేష్, పందుల పాండుగౌడ్, ఎస్కిల మహేందర్, బోయపల్లి రాజుగౌడ్, మాదగోని శేఖర్, సురేష్, సుభాష్, సైదులు,మాజీ ఉప సర్పంచ్ యాదమ్మ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాహనాల బ్యాటరీలు చోరీ

...పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



**మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇండ్లముందు ఉన్న వాహనాల నుండి బ్యాటరీల చోరీ చేశారు.వివరాల ప్రకారం మండలంలోనిఎరగండ్లపల్లి ,నరసింహాపురం ,రామ్‌రెడ్డిపల్లి,సారంపేట ,వట్టిపల్లి, గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామాలలో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇండ్లముందు నిలిపి ఉంచిన ట్రాక్టర్లు,స్కూల్ వ్యాన్‌లు, టిప్పర్ వాహనాలనుండి బ్యాటరీలను చోరీ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.దాదాపుగా 20 వాహనాల పైన బ్యాటరీలు దొంగిలించారని రామ్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రంగినేని హరినాథరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి తెలిపారు.కాగా గతంలో కూడా ఇదే మండలంలో గత నాలుగు ఐదు నెలల క్రితం మేకలు,గొర్రెలను అపహరించినట్లు ,అట్టి వ్యక్తులకు పట్టుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు సంబందిత అధికారులను కోరారు.ఇకపై ఎలాంటి దొంగతనాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇదిలా ఉండగా రాజకీయ నాయకులు హడావుడి చేస్తున్న తరుణంలో ఆయా గ్రామాల్లో నెలకొల్పిన సిసి కెమెరాలు పూర్తిస్థాయిలో ఏమాత్రం పని చేయకపోవడం, కనీసం గుర్తు పట్టలేని విదంగా సిసి కెమెరాలు ఉండటం కొసమెరుపు.పైగా గ్రామాలలో ఉండకుండా పట్టణాల్లో ఉన్న నాయకుల మెప్పు కోసమే ఈ సిసి కెమెరాల ఏర్పాటు ఉందని పలు గ్రామాల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

నాంపల్లి,19అక్టోబర్,ప్రభాతవార్త: ఉపాధ్యాయ వృతి సమాజంలో చాలా పవిత్రమైనదని ఎంపిడిఓ స్వర్ణకుమారి,ఎస్టీవో ప్రసన్న కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు,బదిలీపై వెళుతున్న ఇంచార్జ్ ఎంఈవోకు సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని,వారి భవిష్యత్ ఉపాధ్యాయుల చేతిలో ఉందన్నారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులదే రేపటి భవిష్యత్ అని వారిపైదేశ భవిష్యత్ ఆధారపడి ఉందని సూచించారు.మండలంలోని పలు పాఠశాలల్లో పని చేసిన ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పంపిణి చేశారు. బదిలీపై వెళుతున్న ఇంచార్జ్ ఎంఈవో గురువారావును ఉపాధ్యా యులంతా కలిసి ఘనంగా శాలువాలు,పూలమాలలతో సత్క



రించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంఈవో మల్లిఖార్జునరావు, ముష్టిపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్‌రావు ,నాంపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం అజయ్ కుమార్,అంబేద్కర్ యువకేంద్రం జాతీయ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రావు, యుటిఎఫ్ సంఘం మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ,ఇఇయూ అధ్యక్షుడు బారుదోజు దామోదరా చారి, శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ,బాలాజి సంజీవరావు, సంపత్, రవి, శ్రీను,తదితరలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోట్‌బుక్స్‌పంపిణి

నాంపల్లి,19అక్టోబర్,ప్రభాతవార్త: యూత్ ఫర్ సేవా సహకారంతో నవ నిర్మాణ్ హెల్పింగ్ సొసైటీ నాంపల్లి మండల కేంద్రంలోని చిట్టెంపహాడ్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ పెన్నులు, పెన్సిల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులు,సామాజిక సేవ కార్యకర్త కర్నాటి శ్రీహరి, యూత్ ఫర్ సేవా ప్రతినిధి శరందాస్ సందీప్,పాఠశాల ఉపాధ్యాయులు రజిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాజి సర్పంచ్‌ను పరామర్శించిన విద్యాసాగర్

చండూరు రూరల్,19అక్టోబర్,ప్రభాతవార్త:



ఇటీవల ప్రమాదానికి గురైన చండూరు మండలంలోని బంగారిగడ్డ గ్రామ మాజి సర్పంచ్ పల్లె వెంకటయ్యను హయత్ నగర్‌లోని తన నివాసంలో శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కెవిఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ కర్నాటి విద్యాసాగర్ పరామర్శించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని మనోధైర్యంగా ఉండాలని ,ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.వారివెంట బిఆర్ఎస్ రాష్ట్ర విద్యార్థి నాయకలు బొమ్మరబోయిన రాజు ,తదితరులు ఉన్నారు.




# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


మునుగోడు,19అక్టోబర్,ప్రభాతవార్త:



మునుగోడు మండలం చలిమెడ గ్రామానికి చెందిన గాదెపాక సురేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా,ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.54వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, మాజి సర్పంచులు జాల వెంకటేశ్వర్లు, బూడిద లింగయ్య, మాజి ఎంపిటిసి పందుల భాస్కర్,యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, చల్మెడ గ్రామశాఖ అధ్యక్షుడు కొంక చంద్రయ్య, కొంక శంకర్, కర్నాటి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

మునుగోడు,19అక్టోబర్,ప్రభాతవార్త:



మునుగోడు మండలంలో పలు గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్త చేస్తూ శనివారం మునుగోడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారని ,ఇందులో భాగంగా మునుగోడు మండల కేంద్రానికి కోటి రూపాయల నిధులతో బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరెళ్ల సైదులు, పాల్వాయి చెన్నారెడ్డి, యాదయ్య,సింగం గిరి,జితేందర్‌రెడ్డి,పందుల భాస్కర్,తదితులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



**మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలం కొండూరు గ్రామం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడతల యాదయ్య తండ్రి పెద్దులు ఇటీవల మరణించగా, వారి దశదిన కర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య పాల్గొని మృతుని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు నాయకులు పగడాల లింగయ్య, కుక్కడపు యాదయ్యగౌడ్, బాతుక యాదయ్య యాదవ్, రామస్వామి, శ్రీరామ్, నెట్టు శ్రీకాంత్‌తోపాటు కుమారులు ఉడుతల యాదయ్య,చందు,శ్రీను,తదితరులు ఉన్నారు.

# మెరుగైన విద్యకు సంఘటిత కార్యాచరణతో ముందుకు సాగుదాం

### నూతన ఉపకులపతి అల్తాఫ్ హుస్సేన్



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త** మెరుగైన ఉన్న విద్యకు సూక్ష్మ స్థాయి పరిశీలన, సారూప్యత ఉన్న విభాగాల సంఘటిత కార్యాచరణ పరస్పర సహకారాలు మరియు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, అన్ని శాకల అధికారులు, అధ్యాపకులతో చర్చించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగనున్నట్లు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. శనివారం ఎంజియు నూతన ఉపకులపతిగా ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నియామకాలు వాటి కూర్పు, విద్యా కమిషన్ ఏర్పాటు వంటి చర్యలు ఉన్నత విద్య పట్ల స్పష్టమైన వైఖరి దార్శనికతకు నిబద్ధతకు, నిదర్శనం అన్నారు. రెండవ పర్యాయం ఎంజియుకు సేవలిందించే అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. గతంలో ఇక్కడే సేవలందించిన తనకు మరోమారు అవకాశం లబించిందని, నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతూ విద్యాప్రమాణాలు పెంచుతూ నైపుణ్యాల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంజియు అధికారులు, అధ్యాపకులు ఆయనకు పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ అలువాల రవి, ఓఎస్డి కొప్పుల అంజిరెడ్డి, సిఓఈ డా॥ఉపేందర్ రెడ్డి, ప్రిన్సిపాళ్ళు అరుణప్రియ, మారం వెంకటరమణారెడ్డి, ప్రేమ్ సాగర్, సుధారాణి, అధికారులు మిరియాల రమేష్, దోమల రమేష్, అన్నపూర్ణ, రేఖ , రూప, వసంత, మాధురి, సబీనా హెరాల్డ్ తదితర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.






# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల వెంకులు ఇటీవల మరణించగా తెలంగాణ డైయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి శనివారం గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా పంపించిన రూ. 10 వేల నగదును కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్టు సభ్యులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోనేటి యాదగిరి, గ్రామశాఖ ఆధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్, యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డు శ్రీను, పందుల గోపాల్, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్, జనపాల శ్రీను, మర్రి రమేష్, పాకాల దినేష్, మేడబోయిన శ్రీనివాస్, కురుపటి లింగయ్య, అనంతుల శంకర్, వేముల లింగయ్య, మర్రి అశోక్, మర్రి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ నామాల పరిశోధకుడు మండల స్వామి మృతి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన ప్రాచీన గ్రామ నామాల పరిశోధకుడు, ప్రభుత్వ తెలుగు భాషోపాధ్యాయుడు డాక్టర్ మండల స్వామి (50) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఆయన ప్రస్తుతం వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఇంట్లో అస్వస్థతకు గురికావటంతో చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో అర్ధరాత్రి మృతి చెందాడు. ఆయన 'ప్రాచీన గ్రామ నామాల చారిత్రక సాంస్కృతిక సామాజిక దృక్పదం' అనే అంశంపై పరిశోధనలు చేశాడు. పలు గ్రామాలలోని ప్రాచీన శిలాశాసనాలను పరిశీలించి ఆయా గ్రామాలకు గల పేర్లపై పరిశోధనలు చేశారు. పలు జాతీయ స్థాయి తెలుగు సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఆయనకు భార్యతో పాటు ఒక కూతురు ఉన్నారు. కాగా స్వామి అంత్యక్రియలను ఆయన ప్రస్తుతం నివాసం ఉంటున్న హైదరాబాదులో శనివారం నిర్వహించారు. స్వామి మృతి పట్ల పలువురు ఉపాధ్యాయులు, సాహితీ వేత్తలు నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

# పెంటమ్మ మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన మాజి ఎంపిటిసి చిన్నేటి సత్తయ్య మాతృమూర్తి పెంటమ్మ అకాల మరణం చెందగా ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజి జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి , మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సంతాపాన్ని తెలిపారు.

# పెంటమ్మ మృతి పట్ల సంతాపం తెలిపిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త*



మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన మాజి ఎంపిటిసి చినేటి సత్తయ్య మాతృమూర్తి పెంటమ్మ అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో మాజి గ్రంధాలయ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక నాయకులు భాషపాక రవి కుమార్, దుబ్బాక శ్రీధర్, కనుకు అంజయ్య, కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేయాలి

### : ట్రాన్స్‌కో ఎఈ సతీస్



**చౌటుప్పల్, అక్టోబర్ 19 పభాతవార్త** విధి నిర్వాహణలో అంకిత భావంతో పనిచేయాలని చౌటుప్పల్ ట్రాన్స్‌కో ఎఈ రాజుల సతీష్ అన్నారు. చౌటుప్పల్ మండలంలో గత కొంత కాలంగా లైన్‌మెన్‌గా, లైన్ ఇన్స్‌పెక్టర్లుగా పనిచేసి బదిలీ అయిన వారికి శనివారం ఎఈ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్లు సప్పిడి వెంకట్‌రెడ్డి, అనూష, సిబ్బంది కనుక సత్తిరెడ్డి, కొలను కృష్ణారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, సత్యనారయణ, మహేష్, తిరుమలేష్ తదితరులున్నారు.

# తైక్వాండో, కబడ్డీ పోటీలకు ఎంజియు జట్ల ఎంపిక

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో ఎంజియుకు ప్రాతినిధ్యం వహించే జట్ల ఎంపికలను ఈ నెల 22, 23 తేదీలలో నిర్వహించనున్నట్లు ఎంజియు స్పోర్ట్స్ సెక్రటరి డా॥హరీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 22న తైక్వాండో, 23న కబడ్డీ జట్ల ఎంపికలు జరుగుతాయని అన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా జరుగనున్న ఎంపికల్లో 17 నుండి 25 సంవత్సరాలలోపు వయసు ఉండి డిగ్రీ మరియు పిజి చదువుతున్న వారు అర్హులని తెలిపారు. ఎంజియు పరిధిలోని అన్ని కళాశాలలనుండి ఆసక్తి గల వారు పాల్గొనే విధంగా ఆయా కళాశాలలకు సూచనలను అందజేసినట్లు తెలిపారు.

# పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిరుపేదలకు పట్టెడు అన్నం పెట్టి కడునింపాలనే సదుద్దేశ్యంతో మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించిన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. పట్టణ కేంద్రానికి చెందిన వారితో పాటు పటు గ్రామాలకు చెందిన వారు తమకు సంబంధించిన ముఖ్యమైన రోజులలో సంస్థ ద్వారా నిరుపేదలకు అన్నదాం చేయడానికి ముందుకు వస్తున్నారు. గత 50 రోజులుగా జరుగుతున్న కార్యక్రమంలో 51వ రోజు పాశం గోపాల్ రెడ్డి భార్య హేమలత పుట్టిన రోజు సందర్భంగా 100 మంది నిరుపేద నిస్సహాయులకు, బాటసారులకు అన్నదానం చేశారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించడానికి ముందుకు రావాలని, ఇప్పటివరకు తమకు సహాయ సహకారాలను అందించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు. కార్యక్రమంలో పాశం గోపాల్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు, సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ..ఎమ్మార్పిఎస్ నాయకులు



**చింతపల్లి,19అక్టోబర్,ప్రభాతవార్త:** ఎమ్మార్పిఎస్ చింతపల్లి మండల నాయకులు సందే ఏసు మాతృమూర్తి కొన్నిరోజుల క్రితం మరణించడంతో ఎమ్మార్పిఎస్ నాయకులు శనివారం వారి స్వగ్రామం తీదేడుకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. రాబోయే రోజుల్లో మాదిగలంతా ఐక్యంగా ఉండి ఒకరికి ఒకరు తోడుగా ఉండి ముందుకు సాగాలని ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాసని పెద్దయ్య, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు కురుమేటి కృష్ణయ్య, వర్కలా చెన్నయ్య, బావండ్లపల్లి నల్ల కాశయ్య, ఆరెకంటి యాదయ్య, ఏర్పుల డావలయ్య, కోడిదుటి లక్ష్మణ్, కోడిదుటి జంగయ్య, వైపాక జంగయ్య, డొంకు శేఖర్, ఆరకంటి యాదగిరి, శెట్టిపల్లి రవీందర్, తిరులాపురం నల్ల శ్రీకాంత్, కురుమేటి వెంకటరమణ, పోలె యాదయ్య, పోలె రాజు, ఊరె భాస్కర్, సిద్ద సాయికుమార్, పోలె రాజు, ఏర్పుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి 19 (ప్రభాతవార్త)*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం వెంపటి, దేవునిగుట్ట తండా, తుంగతుర్తి, గొట్టిపర్తి, వెలుగుపల్లి, గుడి తండా, గానుగుబండ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 చెల్లించి కొనుగోలు చేస్తుందని అన్నారు. అలాగే సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు ఐకెపి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేష్‌కుమార్, ఆర్ఐలు శ్రీనివాస్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, ఏఈఓ సాయి స్పజన, సిసి బొజ్జగిరి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు, కాసర్ల రవి, రాకేష్, ఐకెపి నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి:

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, అక్టోబర్ 19 (ప్రభాతవార్త)*

అర్హులైన ప్రతి రైతుకు పట్టాలనిందిస్తామని, రైతుల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలో ప్రజాసమస్యల పరిష్కారంలోభాగంగా నిర్వహించిన ప్రజాపాలనలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై సమీక్షాసమావేశం శనివారం మండలకేంద్రంలోనిరైతువేదికలో వివిధ శాఖల అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోప్రజాపాలనలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులు, వాటి పరిష్కారం, పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలతో మమేకమై ప్రతి రోజు ఒక గ్రామాన్ని అకస్మికంగా తనిఖీలు చేస్తామని, అధికారులు అందుబాటులో లేకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజా సమస్యలు అయా గ్రామపంచాయతీలలో లేదా మండలస్థాయిలోనేపరిష్కారం కావాలని గాని తమ క్యాంపు కార్యాలయం, జిల్లా కేంద్రానికి వెళ్లేలా చూడవద్దన్నారు. అనంతరం ప్రజలు,కార్యకర్తలో నిర్వహించినసమావేశంలో పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## వారం రోజుల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్లియర్ చేయాలి

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, అక్టోబర్ 19 (ప్రభాతవార్త)*

మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ పథకం కింద ప్లాట్ల రెగ్యులరైజ్ కోసం అందిన దరఖాస్తులను క్లియర్ చేయాలనిమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శనివారం మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పది మండలాల ఎల్ఆర్ఎస్‌టీమ్ సభ్యులైన డిఎల్‌పిఓ, ఎంపిడిఓ, ఏఈ, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించిమాట్లాడారు. డివిజన్ వ్యాప్తంగా అందిన దరఖాస్తుదారులకు సమాచారం సేకరించి వారి ప్లాట్లను రెగ్యులర్ చేసి ప్రభుత్వానికి చెల్లించాల్సి నరుసుము తెలియపర్చాలని పేర్కొన్నారు. వారం రోజుల్లోగా పెండింగ్ దరఖాస్తులన్నీ పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్‌హరిబాబు, ఎంపిడిఓలు శేషగిరిశర్మ, జి.కృష్ణమూర్తి, ఎంపిఓలు లలిత, మాతంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్లు

### 12 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

*నాగార్జునసాగర్ 19 (ప్రభాతవార్త)*

ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు సాగర్ ప్రాజెక్టుకు 12 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు. శనివారం నాగార్జునసాగర్ డ్యాం 12 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతుంది. ఇన్‌ఫ్లో 140,151, ఔట్ ఫ్లో 140,151 క్యూసెక్కుల నీరు కొనసాగుతుందని నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు.

**ప్రాజెక్టు సమాచారం :** నాగార్జునసాగర్ 12 క్రస్ట్ గేట్ల ద్వారా 97 వేల 200 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. 12 క్రస్ట్ గేట్లు 5 అడుగుల కొనసాగుతుంది. కుడి కాలువ ద్వారా 4940 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6173 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ 29638, క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి 1800, ఎల్ఎల్‌సి 400 క్యూసెక్కులు కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 140,151, ఔట్ ఫ్లో 140,151 ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టిఎంసిలు, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టిఎంసిలుగా ఉంది.



## జర్నలిస్టు సుదర్శన్‌పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

### -ఆలేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంఆర్‌వో తిరుపతి రెడ్డికి వినతిపత్రం అందజేత

*ఆలేరు (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జర్నలిస్టు నిట్ట సుదర్శన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. శనివారం ఆలేరులోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, ఎంఆర్‌వో తిరుపతి రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రి సమయంలో కాపు కాసి, విచక్షణ రహితంగా కొట్టారని, అతని పరిస్థితి విషమంగా ఉందన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని, దోషులు ఎతంటి వారైనా వెంటనే అరెస్టు చేసి, చట్ట ప్రకారం శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పి.మాధవరెడ్డి, గుండు మధు, మహేందర్, ముల్లెక్కల రవి, కోరుటూరు ఉపేందర్, కుక్క సిద్ధులు, సిరిగిరి స్వామి, చింతకింది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం

### -ఎమ్మెల్యే కుంభం

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

పట్టణ పరిధిలోని నందనం గ్రామంలో శనివారం స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఐకేపీ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడుతూ.. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పండించిన ప్రతి గింజ కొంటామని, దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

*చిట్యాల రూరల్, అక్టోబర్ 19, (ప్రభాతవార్త) :*

చిట్యాల మండలంలోని వట్టిమర్తి, ఉరుమడ్ల గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ ఛైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్‌తో కలిసి శనివారం ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటివరకు 243 కేంద్రాలను, సన్నధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 42 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లింస్తుందన్నారు. సుంకరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయలక్ష్మి, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, డైరెక్టర్లు బిక్షం రెడ్డి, శ్రీశైలం కొమురయ్య, సురేందర్ రెడ్డి, నాయకులు పోకల దేవదాసు జడల చిన్న మల్లయ్య, కోనేటి యాదగిరి, అధికారులు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

**-మూసీ ప్రక్షాళనకు పార్టీకలతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**-మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం**

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

*భువనగిరి రూరల్, ప్రభాతవార్త:*

పట్టణ పర్యటనలో భాగంగా స్థానిక శాసనసభ్యులు శనివారం మున్సిపల్ అధికారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని పరిశీలించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 10 ఏళ్ల పాలించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూసిని సుందరీకరణ పేరుతో కాలయాపనచేసి అభివృద్ధి చేయకుండా మోసం చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి ప్రక్షాళన చేసేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకెళుతుంటే కేటీఆర్, హరీష్ రావులు వ్యతిరేకించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మూసి ప్రక్షాళన ఉమ్మడి నల్లగొండ జిల్లా రసజల, రైతుల కళ అని ఇలాంటి మంచి కార్యక్రమానికి అడ్డుపడితే ఎంతటి వారైనా ప్రజలను ఏకం చేసి ప్రజాక్షేమానికి అడ్డుపడితే ఎంతటి వారైనా ప్రజలను ఏకం చేసి ప్రజాక్షేత్రంలో అడ్డుకుంటాం అని హెచ్చరించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే మూడు మాసాలలో ప్రారంభిస్తామని తెలిపారు. పది నెలల కలంలో భువనగిరి అసెంబ్లీ పరిధిలో మూసి నీటి కాల్వలైన పిల్లయ్యపల్లి, ధర్మారెడ్డి, పునాదిగాని కాల్వల అభివృద్ధి కోసం ఐదు వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు, రోడ్ల నిర్మాణాల మరమత్తులకై సంబంధిత శాఖల నుండి రూ.90 కోట్ల నిధులు మంజూరుచేసినట్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.9కోట్ల, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా రూ.10 కోట్లు, రోడ్ల మరమ్మతులకై మంజూరు అయ్యాయని, మల్టీపర్పస్ స్టేడియం నిర్మాణం కొరకు మూతిరెడ్డిగూడెం గ్రామంలో రూ.30కోట్ల నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ కళాశాలకు 12 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, నేతన్నలకు 30 కోట్ల నిధులు మంజూరు చేసామని, అదేవిధంగా నేత కార్మికులకు మూడు పద్మశ్రీ అవార్డులు కూడా మన జిల్లాకే దక్కడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. గత ప్రభుత్వం 4000 డబుల్ బెడ్ రూమ్‌లకు గాను కేవలం 484 మాత్రమే నిర్మించి లబ్ధిదారులకు పంచకుండా జాప్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల కట్టిస్తామని హామీ ఇచ్చారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణం కోసం 7.84 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. గ్రౌండ్ లెవెల్ పథకం ద్వారా ప్రతి వ్యక్తికి 100 లీ చొప్పున పారిశుద్ధమైన నీటిని అందించడానికి అమృత స్కీమ్ ద్వారా 25 కోట్లు మంజూరు అయినట్లు సరిత గతంలో ఏర్పాట్లు పూర్తి చేస్తామని, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, పిల్లల కోసం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకు ప్రతిపాదనలు పంపించామని, అతి త్వరలో మంజూరు కానున్నట్లు తెలిపారు. 10 వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీలు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు హెచ్ఎండీఏ నిధులు కూడా తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని మామీ ఇచ్చారు. పది నెలలోనే అభివృద్ధి పనులు చేశామని, అంచలంచలుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేశం, కౌన్సిలర్లు, మహిళ నాయకురాలు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్ల పంపిణీ

**-గీత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**-ఎమ్మెల్యే కుంభం**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

పట్టణ పరిధిలోని అనాజిపురం గ్రామంలో శనివారం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్ల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ.. గీత కార్మికుల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లును ఉచితంగా పంపిణీ చేసి గీత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదాలు జరిగి చాలా మంది మరణించడమే కాక అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రభుత్వం గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేకంగా కిట్ తయారు చేయించినట్లు తెలిపారు. దశల వారీగా ట్రైనింగ్ ఇచ్చి గీత కార్మికులందరికీ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ నరేందర్, గీత కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.



## ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తేవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

రైతుల తమ ధాన్యం పొలం వద్ద గాని, ఇంటివద్ద గాని ఆరబెట్టిన తరువాత మాత్రమే ఐకెపి కేంద్రాలకు తీసుకొని రావాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుసుమవారి గూడెం నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17% తేమ శాతం వుండాలని, తాలు లేకుండా నాణ్యత కలిగిన ధాన్యం తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. సన్న ధాన్యంకు క్వింటాల్‌కు 500/- బోనస్‌ను వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో చెల్లిస్తారని చెప్పారు. ధాన్యం తడవకుండా ఐకెపి కేంద్రాలలో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో వుంచాలని, అలాగే ధాన్యం రవాణా జరిగే లారీల పైన కూడా టార్పాలిన్ పట్టాలు కప్పాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మెప్మా ఇంచార్జ్ స్వేత, వార్డు కౌన్సిలర్ నెల్లుట్ల సోమలక్ష్మి, స్థానికనాయకులు గన్నా లింగారెడ్డి, జూలకంటి నాగేందర్ రెడ్డి, గోగుల రామకృష్ణ జిన్న ప్రభాకర్, ఐరగదిండ్ల సైదులు, కుర్రి నాగయ్య, జిన్న కల్పన, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## నిధులు ఉన్న అభివృద్ధికి నోచుకోలేని ఆలేరు

**-ఆలేరు మున్సిపల్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి**

**-మాజీ ప్రభుత్వ విప్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు మున్సిపల్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్



హయాంలో మాజీ మంత్రి కేటీఆర్‌తోని పోరాటం చేసి ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం స్పెషల్ ఫండ్స్ కింద టీయుఎఫ్ఐడి ద్వారా 15 కోట్లు కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ 15 కోట్లలో మూడు కోట్లు మున్సిపల్ భవన నిర్మాణానికి, పాల కేంద్రం నుండి దుర్గమ్మ గుడి వరకు సీసీ రోడ్ నిర్మాణానికి మూడు కోట్లు, పట్టణ కేంద్రంలో డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం 9 కోట్లు, మొత్తం 15 కోట్లు విడుదల చేయడం జరిగిందని ఆమె తెలిపారు. మోయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శంకుస్థాపన చేసిన మున్సిపల్ భవనాన్ని నిర్మాణం చేయలేక ఆపివేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆలేరుకు నిధులు తీసుకొచ్చిన నిర్మాణాన్ని ఎందుకు ఆపారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ కోరకపుల కిష్టయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుండే సంపత్, పత్తి వెంకటేష్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పూల శ్రవణ్, పార్టీ నాయకులు

## దేవాలయాలపై ఇస్లామిక్ దాడులను అరికట్టాలి

**-దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని హిందూ దేవాలయాలపై ఇస్లామిక్ ఉగ్రవాదుల దాడులను వెంటనే అరికట్టాలని, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట భానుప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హిందు దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం విహెచ్‌పీ, భజరంగ్ దళ్ నేతల ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తాలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా హిందూ మందిరాలు, దేవాలయాలపై దాడులకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని, రాష్ట్రంలో వరుసగా దేవాలయాలపై దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కనీసం స్పందించకపోవడం హిందూ వ్యతిరేక భక్తులను ప్రోత్సహించడమేనని విమర్శించారు. దేవాలయాలను టార్గెట్ చేసుకొని రోజురోజుకు యదేచ్ఛగా దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దేవాలయాలకు రక్షణ కల్పించాలని, ఈ విషయంలో దేవాదాయ శాఖ ప్రత్యేక చొరవ తీసుకొని దేవాదాయ ఆస్తులు, దేవుడి విగ్రహాలపై కన్ను వేసిన ఇస్లామిక్ టెర్రరిస్టు భావజాలం గల వ్యక్తులను పసిగట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి మెమొరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్, సహకార్యదర్శి బురుగు సంతోష్ రెడ్డి, పసుపు నూరి మనోహార్, సామాజిక సమరసత ప్రముక్ కేమోజు మల్లికార్జున్, పట్టణ కార్యదర్శి సాల్వేరు, ప్రచార ప్రముఖ బింగి భరత్, వల్లభోజు సతీష్, బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ మేకల భాను తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ సహకారంతో మండల సమగ్ర అభివృద్ధికి కృషి

*నేరేడుచర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త*

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండల సమ గ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నేరేడుచర్ల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి అన్నారు. ఆయన శనివారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల నుండి చిట్టెపువారిగూడెం మీదుగా ముత్యాలమ్మకుంట రోడ్డు వరకు మంత్రి ఉత్తమ్ పంచాయితీరాజ్ శాఖ నుండి రూ.3.20 కోట్లు మంజూరి చేయించిన సందర్భంగా ఆయన చి త్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ఉత_్తమ్ కృషితో గతంలోనే పలు అభివృద్ది పనులు జరిగాయని, తిరిగి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేసు_్తన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



జడ్పీటిసి రాపోలు నర్స య్యా, నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కత్తి శ్రీనివాసరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండునాయక్, దిర్శించర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట సైదులు, సైదిరెడ్డి, శ్రీను, జొన్నలగడ్డ సైదులు, శంభిరెడ్డి, ఎస్‌కె.జలీల్, సైదులు, బుర్రి శ్రీను, బి.నరసింహ, కె.సైదిరెడ్డి, బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రాకపోకలు కొనసాగించాలి

### -సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం

*రాజాపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

: మండలంలోని బేగంపేట వాగుపై బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు. శనివారం ఆయన రాజాపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జిల్లా కలెక్టర్‌కు జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు చేసిన ఫిర్యాదు వివరాలను ఆయన మీడియాకు చెప్పారు.బేగంపేట రెవెన్యూ శివారు సమీపంలో పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణం గత సంవత్సరం నుండి కొనసాగుతుందని, గత నెల 26న గ్రామస్థులు, రైతులు, పలువురు నాయకులతో కలిసి బ్రిడ్జి పనులను పరిశీలించగా అనేక డొల్లతనం బయటపడిందని, నాణ్యత లోపంతో ఇష్టం వచ్చినట్లుగా నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. స్టీలు, పిల్లర్ల నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారని లింగం చెప్పారు. ఇటీవల వాగు ప్రవాహంతో పైపులు కొట్టుకుపోవడం వల్ల నాణ్యత లోపం బహిర్గతమైందని చెప్పారు. మండల కేంద్రానికి రేణిగుంటతో పాటు పలు గ్రామాలకు రాకపోకల సంబంధాలు తెగిపోయాయని, దీంతో విద్యార్థులు, వ్యాపారస్థులు, రైతులు, మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని, నాణ్యత లోపంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను క్వాలిటీ కంట్రోల్ ఇతర అధికారులు విచారణ చేపట్టాలని, బేగంపేట వాగు నుండి రాకపోకలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు. టెండర్ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ కాకుండా సబ్ కాంట్రాక్టర్‌తో బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టడం సరైనది కాదని అన్నారు.

## పశువుల టీకాలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*రాజాపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో . ఈ నెల 15 నుండి నవంబర్ 15 వరకు ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయబడతాయని శనివారం డాక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం రాజాపేట మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలోఅన్ని గ్రామాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, మండలంలోని పశుపోషకులు, రైతులు టీకాలు కార్యమ్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపికైన రాజాపేట విద్యార్థులు

*రాజాపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :*

జిల్లా స్థాయి వివిధ క్రీడా పోటీలలో రాజాపేట మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎన్నికయ్యారని ఎంఈఓ చందా రమేష్ తెలిపారు. శనివారం ఆయన వివరాలు తెలియజేశారు. వాలీబాల్ పోటీల్లో బొందుగుల ఉన్నత పాఠశాలకు చెందిన లోకేష్, రాజాపేట గురుకుల పాఠశాలకు చెందిన అనిల్, 14 సంవత్సరాల లోపు విభాగంలో గురుకుల పాఠశాలకు చెందిన చరణ్ ఎంపిక కాగా, 17 సంవత్సరాల లోపు విభాగంలో పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన సాహితి ఎంపిక కాగా, ఇదే పాఠశాలకు చెందిన పరమేశ్వరి కూడా ఎంపికైనట్లు తెలిపారు.

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందించిన వేముల మహేందర్ గౌడ్

*రాజాపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :*

రాజాపేట మండలం నమిల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులందరికీ శనివారం దాత వేముల మహేందర్ గౌడ్ ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా దాత వేముల మహేందర్ గౌడ్‌ను ప్రధానోపాధ్యాయులు భరత్‌కుమార్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయురాలు మమత తదితరులు పాల్గొన్నారు.



## రాజాపేటలో 99 భజనలతో భజన మాల

*రాజాపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ సత్యసాయి సేవ సంస్థలు యువజన విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 21న 99 భజనలతో భజన మాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శనివారం నిర్వాహకులు తెలిపారు. సత్యసాయి జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని మధ్యాహ్నం 1 గంట వరకు ఏకధాటిగా కొనసాగుతుందన్నారు. భక్తులు ఈ పూజ భజన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## సాయి సిద్ధార్థ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*




కొండమలే ్లపల్లి ఈనాడు ప్రతిభ పాటవ పోటీలలో భాగంగా ఇంటర్నెట్ వినియోగం - విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై 8,9,10 తరగతి విద్యార్థులకు వ్యాసరచణ పరీక్ష నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలు విద్యార్థులు ఇంటర్నెట్ వినియోగించడంపై అనుకూల అంశాలు, ప్రతికూల అంశ్యాలు ఎన్ని ఉన్నాయో వివరంగా రాసారు. ఈ పరీక్షలలో విశాలాచారి ప్రథమ బహుమతి, రియా రెండవ బహుమతి, సౌజన్య మూడవ బహుమతి సాధించారు. విద్యార్థులకు బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏ.రాజశేఖర్‌రావు, రాజు, ప్రసాద్, దుర్గా శంకర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

*నేరేడుచర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త*



అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్లలో అరిబండి భవన్‌లో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం పంటలో వరిపంట పొట్టపోసుకుంటు ందని ఇలాంటి పరిస్థితుల్లో అకాల వర్షాల వల్ల పంట నేలకు ఒరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచాన వేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్ యలు కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, నాయకులు మచ్చ సోమయ్ య, కట్ట మధుబాబు, శ్రీధర్, సైదులు, ధనుంజయ, రాణమ్మ, రాములమ్మ, పి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరి ఏమిటో అర్థం అయింది

*మోత్కూర్ ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర వైఖరి ఏమిటో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటనతో అర్థమైందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి విమర్శించారు. శనివా రం మోత్కూరులో ప్రభా తవార్తతో మాట్లాడుతూ.. రైతులకు ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి రైతు బంధు కూడా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. వర్షాకాలం ఒరి కోతకు వచ్చిన నేటికీ వర్షాకాలం రైతుబంధు జమ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన అంటూ హైడ్రా అంటూ బఫర్ జోన్ అంటూ కాలయాపన చేస్తూ పచ్చి దగా చేస్తుందని, ఇచ్చిన హామీలు ఏమో కానీ కనీసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన హామీలన్న నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్, గజ్జి మల్లేశం, విష్ణు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలు పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కోటమర్తి ప్రభుత్వ పాఠశాలకు అదే పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన ఇటీవల పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలు రేణుక రాణి శనివారం కంప్యూటర్, ప్రింటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా కంప్యూటర్‌ను ఎంఈఓ సవిత ప్రాం ంభించారు. మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్య అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజ్యవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

ప్రభాతవార్త, సూర్యాపేట :

బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల, బాలెంల నందు మహిళా శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం 2024 వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మిషన్ శక్తి కో ఆర్డినేటర్ చైతన్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సూర్యాపేట గారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాలికల సాధికరత గురించి ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు ఆలోచనలు ఉండాలని మరియు ఈ రోజు ఉన్నత స్థాయిలో ఉన్న ఐఎయస్, ఐపియస్, జడ్జిలు, డాక్టర్స్ అందరూ కూడా గ్రామ స్థాయి నుండి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారిని తెలిపినారు. జిల్లా బాలల సంక్షేమ సమితి రమణారావు గారు మాట్లాడుతూ పిల్లల సంరక్షణకు అవసరమైన చట్టాల గురించి మరియు ఆడపిల్ల పుట్టుతుందని భయం గర్భస్థ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు మరియు ఆడపిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి కావలసిన జాగ్రత్తలు గురించి చెప్పడం జరిగిందిఈకార్యక్రమం నందు




తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, డీసీడీఓ పూలన్, సిడబ్ల్యుసి ఛైర్మన్ రమణరావు మెంబర్స్ బిక్షం రామిరెడ్డి డీసీపీఓ రవి మహిళ సాధికారిత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య, సఖి ఎసెంటర్ అడ్మిన్ హేమలత చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మీరాచైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ లింగయ్య లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వాణి పెండెం ప్రవీణ్ కుమార్, సుధాకర్ మరియు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ టీచర్స్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు,చెట్ల కొమ్మలు తొలగింపులు

నూతనకల్,19అక్టోబర్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని యడవెల్లి గ్రామంనుండి తాళ్ల సింగారం గ్రామం వరకు ,యడవెల్లి నుండి నూతనకల్ మండల కేంద్రానికి గల రహదారుల వెంబడి ఉన్న , ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా చెట్ల కొమ్మలు,పిచ్చి మొక్కలు పెరగడంతో రహదారుల వెంబడి అనేక ప్రమాదాలు తరచూ జరుగుతుండటంతో చలించిన యడవెల్లి గ్రామానికి చెందిన తుంగతుర్తి మార్కెట్కమిటీ మాజి డైరెక్టర్ ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల తిరుమల్‌రావు తన సొంత ఖర్చులతో పిచ్చి మొక్కలను , చెట్ల కొమ్మలను శనివారం తొలగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు పెరిగి గుబురుగా ఉండటంతో మూలమలుపుల వద్ద ,రహదారుల వెంట వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు,ప్రాదాలు కలుగుతున్నాయని ,ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా తన సొంత



ఖర్చులతో వాటిని తొలగించడం జరిగిందని తెలిపారు.ఏ ఒక్క ప్రయాణికునికి ఇబ్బంది కలుగకూడదనే సదుద్దేశంతో ఈ పని చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కారింగుల రవి, వనం గణేష్,నెల్లుట్ల మల్లయ్య ,సంద రాము, శ్యామ్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఏటీడీవో ఆకస్మిక తనిఖీ

పెద్దవూర, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను శనివారం ఏటీడీఓఎం శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. వసతిగృహా పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డి.బాలాజీ, వార్డెన్ కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు రాంరెడ్డి, కృష్ణ, షబ్బీర్, సంధ్య, షాహీన్, బేగం, రామయ్య తదితరులు ఉన్నారు.

## ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

మద్దిరాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసు ్తందని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రెడ్డిగూడెం, కుక్కడం, జి.కొత్తపల్లి గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ధాన్యమును 17శాతం వచ్చే విధంగా కల్లాల వద్దనే ఆరబెట్టుకుని తీసుకరావాలని సన ్నరకం 14శాతం వచ్చే విధంగా ఆరబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఏపీఎం మైసయ్య, సీసీ రమేష్, మనోహర్, అనూష, సంఘబంధం అధ్యక్షురాలు ముత్యాల విజయ, వెంకన్న, నాగెల్లి శ్రావణ్, మల్లం సతీష్, యాదగిరి, శేరి రాధిక మహిళా సంఘం సభ్యురాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలి

మద్దిరాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం 57వ వార్షికోత్స వాలను జయప్రదం చేయాలని జిల్లా గీత కార్మికుని వారల సంఘం సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గీత కార్మికులకు తాటి చెట్టుపై నుండి పడి మరణిస్తే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అంగవైకల్యం కలిగితే రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను కల్పించి ఆ కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. నేడు సూర్యాపేట ధర్మభిక్షం భవనంలో 67వ వారి ్షకోత్స వానికి గీత కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేసు జగదీష్ గౌడ్, రేసు వెంకన్నగౌడ్, సాయిలు గౌడ్, ముత్తయ్య గౌడ్, రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### ...కీసర సంతోష్‌రెడ్డి

మోతె,19అక్టోబర్,ప్రభాతవార్త:

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉర్లుగొండ, విభలాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుందని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంఘమిత్ర,ఎపిఎం వెంకయ్య, ఆర్ఐ మన్సూ ర్ అలీ,సిసి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, విఓఏలే గురుస్వామి, జయశ్రీ,సంఘబంధం అధ్యక్షురాలు జి.నాగమణి, కె.నరసయ్య, కె.ఉప్పలయ్య, కె.ఉపేందర్, వి.లక్ష్మినారాయణ, యం.గట్టు,ఎం.వెంకన్న, కె.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నూతనకల్,19అక్టోబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులు సాబాది వాసుదేవరెడ్డి తండ్రి సాబాది వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, శనివారం వారి దశదిన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50వేల రూపాయలను పంపించగా, మండల కేంద్రానికి చెందిన ఆలయ కమిటి చైర్మన్ సురుకంటి చంద్రారెడ్డి,మాజి ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి,యాస శంకర్‌రెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డిలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మృతుని కటుంబ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ..పిఏసిఎస్ ఛైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి

నూతనకల్,19అక్టోబర్,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవ ాలని పిఏసిఎస్ ఛైర్మన్ నాగం జయ ుసుధ సుధాకర్‌రెడ్డి అన మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్ర ాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు



అదనంగా క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని ,రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో సీఈవో వెంకన్న,రజిత, గణేష్,రైతులు బాణాల మో హన్‌రె డ్డి,మల్లారెడ్డి,పెద్దింటి మోహన్‌రెడ్డి,,సైదులు,మల్లయ్య, సోమయ్య,అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.

## చేపపిల్లల పంపిణి

మోతె,19అక్టోబర్,ప్రభాతవార్త:

వంద శాతం సబ్సిడీతో ప్రభుత్వం మత్స్యకారులకు చేపపిల్లలను అందిస్తుందని మత్స్య సహకార సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని మత్స్య సహకార సంఘం జిల్లా అధికారి బానోతు నాగు నాయక్ తెలిపారు.మండల కేంద్రంలో శనివారం మత్స్యశాఖ అధికారులు చేపపిల్లలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 9 సొసైటీలు, 60 కుంటలు ఉన్నాయని వాటిలో చేపలు పోసి జీవనోపాధి పొందాలని మత్స్యకారులకు సూచించారు.మండలంలో 4.50 లక్షల చేపపిల్లలను పంపిణి చేయడం జరిగిందన్నారు. బొచ్చ,రవ్వ,బంగారుతీగ మూడు రకాల చేపపిల్లలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి ,సామా చిన వెంకట్‌రెడ్డి సంఘ సభ్యులతో కలిసి తుమ్మల చెరువు,ముత్యాలమ్మ చెరువులో చేపపిల్లలను వదిలారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆంజనేయులు ,ఎవో అరుణ, జాతీయ జలసాధన సమితి అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ, ప్రమోటర్ బి.శ్రీను,ఇండ్ల వెంకటేశం, పరుశురాములు, వెంకటేశ్వర్లు, దోసపాటి చిరంజీవి, బొల్లం నారాయణ,అయితగాని వెంకన్న, బొడ్డు నరసయ్య,విప్లవ్ రాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి, రైతు భరోసా ఇవ్వాలి

**-సీపీఎం మండల మహాసభలో జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తెలంగాణలో ఉన్న కోటి యాభైముడు వేల ఎకరాల సాగుకు నేటికి రైతు భరోసా( రైతుబంధు) అందలేదని తక్షణమే రైతు భరోసా ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు మండలం సీపీఎం 8వ మహాసభ స్థానిక ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లోని అమరవీరుల నగర్‌లో జరిగింది. మహాసభకు ముందు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిధిగా హాజరైన ఎండీ.జహంగీర్ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలో రూ.11,375 కోట్లు రైతు భరోసా ఇవ్వాల్సి ఉందని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో రైతులు పండించిన పంటను తక్షణమే కొనుగోలు చేయాలని, వెంటనే ధాన్యం కొనుగోలు సెంటర్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



కల్లూరి మల్లేశం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు, రైతు సంఘం జిలాల్ల సహాయ కార్యదర్శి పైళ్ళ యాదిరెడ్డి, మండల కార్యదర్శి వేముల బిక్షం, నాయకులు రచ్చ గోవర్ధన్, గోపాల్రెడ్డి, గుణమోని స్వామి, రాచమల్ల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, తుమ్మలగూడెం యాదయ్య, మల్లెల శ్రీశైలం, భాషబోయిన బుగ్గయ్య, నాయిని రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ క్లోరినేషన్‌పై శిక్షణ శిబిరం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు శనివారం వాటర్ క్లోరినేషన్‌పై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కరుణాకర్ మాట్లాడుతూ.. శుక్రవారం నీటి నాణ్యత, క్లీనింగ్, క్లోరినేషన్‌పై శిక్షణను ఇచ్చినట్టు తెలిపారు. గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న శిక్షణా శిబిరం నేటితో ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏఈఈ అనంతరెడ్డి, మిషన్ భగీరథ హెల్పర్స్ కనుక



శ్రీనివాస్, కొండం నరసింహులు, సోన్నాయిల సత్తయ్య, చిలుక అంజయ్య, మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సహాయకులకు ఎల్రక్టిక్ పంప్ సెట్స్‌పై శిక్షణ

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*

భువనగిరి మండల పరిధిలోని గ్రామాల నుంచి నీటి సహాయకుల శిక్షణలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎలక్ట్రికల్ పంప్సెట్ మరమ్మతు, నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ దినకర్, ఆర్‌డబ్ల్యూఎస్ సహాయక కార్య నిర్వాహక ఇంజనీర్ గుండురావు,



సహాయ కార్య నిర్వాహక ఇంజనీర్ పి.ఆర్.రాకేశ్, ఫాల్కన్ కంపెనీ ప్రతినిధి ఫీరోజ్ఖాన్, టీఓటి బీరప్ప, మండల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ సలహా దారులుగా ఆర్.వెంకట్ రెడ్డి

**-హర్షం వ్యక్తం చేసిన ప్రజా సంఘాలు**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల విద్యాహక్కు పరిరక్షణ, బాల్య వివాహాల సాంప్రదాయానికి వ్యతిరేకంగా ఉద్యమ నిర్మాణంలో గత రెండు దశాబ్దాలకు పైగా పనిచేస్తున్న ఎం.వి.ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులుగా నియమిస్తూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. వెంకట్ రెడ్డి పిల్లల విద్య కోసం తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో స్వచ్ఛంద సంస్థలతో అంతర్జాతీయంగా స్టాప్ చైల్డ్ లేబర్ కాంపెయిన్ నినాదంతో భాగస్వామ్య దేశాలైన ఉగాండా, కెన్యా, ఇథియోపియా, ఘన మాలి, మొరాకో తదితర దేశాల్లో ఆయన పని చేసారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రాష్ట్రంలోని సామాజిక కార్యకర్తలను ఒక వేదికగా ఏర్పాటు చేసి చూరుకైన పాత్ర పోషించారు. బాలల పక్షపాతిగా ఉంటూ నాణ్యమైన విద్య పిల్లల హక్కు అని, పిల్లలు మన జాతీయ సంపద అంటూ, నిరంతరం పిల్లల కోసం ఆయన చేసిన సేవలను



గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమిషన్ సలహాదారులుగా నియమించిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక, ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్, తల్లుల సంఘం, అమ్మ ఆదర్శ కమిటీల సభ్యులు ఎర్ర శివరాజ్, కొడారి వెంకటేష్, ఆవుల వినోద్ కుమార్, బొక్క రాంబాయి, వగ్గు క్రిస్టోఫర్, పురుషోత్తం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**-యెల్లంల సంజీవ రెడ్డి**

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



ఎన్ఎస్‌యుఐ టౌన్ అధ్యక్షుడు ఇప్ప మహేష్ తండ్రి ఇప్ప ప్రభాకర్ శుక్రవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్నా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజశ్త్రారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం స్థానిక నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి భాస్కరుని, రఘునాధరాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, బీరకాయల యాదగిరి, బీరకాయల రాములు, గాజుల వెంకటేష్, బొలగాని జహంగీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు భూమాండ్ల బంగారి, రేగు రమేష్, కాంబోజు పరుషరములు, బీరకాయలు ఈశ్వర్య, ఎలయ్య, దామెర నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పలుగుల మైసమ్మ తల్లి దేవాలయంలో చోరీ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలో గల శ్రీ పలుగుల మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయంలోనూ హుండీని పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎస్సై తక్యుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# మృతదేహానికి పోస్ట్ మార్టమ్

**- బంధువుల ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించిన వైద్యులు**

*గరిడేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త*

మూడు రోజుల క్రితం చనిపోయిన ఒక ముస్లిం వ్యక్తి మృతదేహానికి శనివారం పోస్టుమార్టమ్ నిర్వహించిన సంఘటన శనివారం గరిడేపల్లి మండల ంలోని గానుగబండలో చోటు చేసుకుంది. గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గానుగబండకు చెందిన షేక్ దస్తగిరి (50) మూడు రోజుల క్రిందట గురువారం తన ఇంట్లో వంటిపై పెట్రోల్ పోసుకొని మృతి చెందాడని తెలుసుకొని తాము విచారణ కోసం వెళ్లగా ఆర్థిక సమస్యలతో చనిపోయాడని స్థానికులు కొంత మంది బంధువులు తెలియజేయడంతోపాటు ఎటువంటి ఫిర్యాదు లేకపోవడంతో కేసు నమోదు కాలేదన్నారు. దీంతో మృతునికి అతని బంధువులు ముస్లిం ఆచారం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారని తెలిపారు. అయితే ఈ విషయంలో మృతుని బాబాయ్ కొడుకు షేక్ సైదా మృతుని మరణంపై అనుమానం ఉందని, పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిరా ్యదు చేయగా విషయాన్ని స్థానిక



తహసిల్దార్ బండ కవితకు తెలియజేసి హుజూర్‌నగర్ ప్రభుత్వ వైద్యులు సివిల్ సర్జన్‌లు సునీల్, లోహితలు, ఆర్ఐ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి ఇంద్రబాబు సహకారంతో గానుగబండ వెళ్లి అందరి సమక్షంలో మృతుని మృతదేహంకు పోస్ట్‌మార్టమ్ నిర్వహిం చి తిరిగి శవాన్ని పూడ్చి పెట్టి పంచనామా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో కేసు నమోదు చేయడంతోపాటు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఐద్వా 4వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

**- జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త*




అక్టోబర్ 21 నుండి 23 వరకు మూడు రోజులపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రంలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచ ంద్ర అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని అమర వీరుల స్మారక భవన్ సిపిఎం కార్యాలయంలో మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేరాలు చేసిన వారిని శిక్షించే ప్రభుత్వం వారికి రక్షణగా నిలవడం అమానుషమని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మతోన్మాదులు పేట్రేగి పోతూ మహిళలు తినే ఆహారం, దుస్తులు, ఆచారాల మీద దాడులు చేయడం పరిపాటి అయిందన్నారు. స్వాతంత్ర్య ం వచ్చి 75సంవత్సరాలు దాటినా మహిళకు దేశంలో రక్షణ కరువు అవటం బాధాకరమన్నారు. మహిళ రక్షణకు సమగ్రమైన చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేద మహిళలకు ఇస్తామన్న రూ.2,500ల ఆర్థిక సహాయం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సామాజిక పింఛన్లను రూ.2 వేల నుండి రూ.4 వేలకు పెంచాలన్నారు. వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల పింఛన్ అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్వాక్రా మహిళ లకు వడ్డీ లేని రుణాలు అందించాలని కోరారు. అక్టోబర్ 21న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రంలో జరిగే ఐద్వా మహాసభకు వేలాదిగా మహిళలు తరలి రావాలన్నా రు. ఈ బహిరంగ సభకు ఆలిండియా ఐద్వా జాతీయ నాయకురాలు, మాజీ ఎంపి బృందాకారత్‌తోపాటు ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మహిళ నాయకురాళ్లు ఇందిరాల త్రివేణి, సుందరి రమ, బుద్ది ప్రియాంక, సూరేపల్లి ఝాన్సీ, ఆత్కూరి నాగేంద్ర, రాజ్యం, వెంకటమ్మ, లచ్చువమ్మ తది తరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

**- ఉస్మానియా జెఏసి నాయకుడు సోమగాని నరేందర్‌గౌడ్**

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు వెంటనే విడుదల చేయాలని ఉస్మానియా జెఏసి నాయకుడు సోమగాని నరేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల కోరుతూ హుజూర్‌నగర్ ఆర్డీవో వి.శ్రీనివాసులుకు ఆయన నా యకులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12.50 లక్షల ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, మైనార్టీ వికలాంగులకు సంబంధించిన రూ.4,500ల కోట్ల బకాయి స్కాలర్‌షిప్‌లు మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం అందించకపోవడంతో ఈ వర్గాలకు చెందిన విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. అనేక కోర్సులు చదివి పూర్తయిన తరా ్వత స్కాలర్‌షిప్‌లు అందక ప్రైవేట్ ఇంజనీరింగ్, పిజి, డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు ఇతర ఉన్నత చదువులు చదివేందుకు అవసరమైన ధృవపత్రాలు ఇచ్చే విషయంలో యాజమాన్యాలు స్కాలర్‌షిప్‌లు రాలేదని, వాటిని ఇవ్వకుండా ఇబ్బందులకు గు రి చేస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. పేదల ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, వికలాంగులు, ఈ బిసిలకు రావాల్సిన, ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని లేని ఎడల విద్యార్థులందరినీ ఐక్యం చేసి రాజీ లేని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య, నాయకులు పిల్లుట్ల లింగయ్య, పందిరి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో అన్నదాతలకు అపార పంట నష్టం

**- రైతుల శ్రమ, పెట్టుబడి వృధా- ఆందోళనలో రైతులు**

*నేరేడుచర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త*



నైరుతి రుతుపవనాలు నిష్క్రమించినా అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు, గాలులకు రైతులు ఆరుగాలం శ్రమించి చేతికి వచ్చిన పంట నేలకొరగడంతో ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం సాయంత్రం అకస్మికంగా కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులతో మేడారం, బక్కయ్యగూడెం, ముకుందాపురం, నేరేడుచర్ల గ్రామాల్లోని వరిపొలాలు నేలకొరిగాయి. ఇంకా పక్షం రోజుల్లో కోతకు వచ్చే వరి పొలాలు ఊహించని విధంగా వర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన పంట నేలకొరగడంతో అన్నదాతలు దిక్కులేని స్థితిలో ఉన్నారు. గత సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టలలోకి సమృద్ధిగా నీరు రాకపోవడంతో ప్రభుత ్వం సాగునీరు విడుదల చేయలేక పోయింది. దీంతో కేవలం బావులు, బోర్లు, నీటి వసతులు ఉన్న రైతులు మాత్రమే సాగు చేశారు. ఈ సంవత్సరం ఊహించని విధంగా రెండు ప్రాజెక్టలో ్లకి సకాలంలో నీరు చేరడంతో ప్రభుత్వం సాగు నీరు విడుదల చేయడంతో ఆనందంతో అన్నదాతలు కోటి ఆశలతో వరినాట్లు వేశారు. ప్రాజెక్ట్‌ల్లోకి సమృద్ధిగా నీరు రావడంతో ఈ సంవత్సరం రెండు పంటలకు నీరు విడుదల అవుతుందని అన్నదాతలు ఉత్సాహంగా సాగు చేసిన వరి పంటమరి కొద్దిరోజుల్లో చేతికి వసు ్తందనగా నేలకొరగడంతో ఆరుగాలం శ్రమ వృధా అవడమే కాకుండా పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఫసల్ బీమా లేకపోవడంతో నష్టపోతున్న రైతులు...కిసాన్ మోర్చా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయే రైతులకు పరిహారం పొందే విధంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వలన రైతులు నష్టపోతున్నారని బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న నైమిషారణ్య పీఠాధిపతి

*మేళ్లచెరువు అక్టోబర్ 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును శనివారం నైమిషారణ్య పీఠాదిప తి బాల బ్రహ్మానంద సరస్వతి స్వామిజీ దర్శించుకున్నారు. శ్రీస్వయంభు శివలింగము ఆలయ చరిత్రను వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ప్రజలంతా భకి ్తభావంతో జీవించాలని, ప్రతినిత్యం ఆలయాల్లో దైవదర్శనం చేసుకోవాలని, దేవాలయాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయా లని కోరారు. స్వామిజీ వారిని ఆలయ మర్యాదలతో సత్క రించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ



చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధ నుంజయశర ్మ, కాకునూరు భాస్కర్‌రెడ్డి, ఒరుగంటి నర్సింహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, మారం అమరప్రసాదరావు, కటకం కేశవరావుతోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు,పెద్ద సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# పేద కుటుంబానికి జమాతే ఇస్లామీ హింద్ సంస్థ ఆర్థిక చేయూత

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 19 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో శ్రీనగర్ కాలనీకి చెందిన షేక్ వరాబేగం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని జమాతే ఇసా ్లమీ హింద్ సంస్థ ప్రతినిధి షేక్ మజీద్, జిల్లా బాధ్యులకు తెలిపి రూ.9,500లు ఆర్థిక సహాయం శనివారం అందించారు. ఈ సందర్భంగా జమాతే ఇసా ్లమీ హింద్ సంస్థ పట్టణ అధ్య క్షులు ఎస్.కె.మాజిద్ మాట్లాడుతూ పూట గడవడం కష్టంగా ఉన్న ముస్లిం మహిళకు సంస్థ దా ్వరా కిరాణ దుకాణం నడుపుకునేందుకు అవసరమైన రూ.9,500ల సరుకులు అందజేసి వారి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించడం జరిగిందన్నారు. సంస్థ ద్వారా ఆర్థికంగా ఇబ ్బంది పడుతున్న కుటుంబాలకు ఉపాధి కల్పనకు అవసరమైన వస్తువులు, నగదు అందజేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జమాతే ఇస్లామీ హింద్ సంస్థ ముస్లిం మైనార్టీ పేదలకు అందిస్తున ్న సేవలను, అందుకు కృషి చేస్తున్న మాజీద్‌ను పలువురు అభినందిస్తున్నారు.

# నిరుద్యోగ విద్యార్థులపై పోలీస్ లాఠీ-ఛార్జ్ అమానుష చర్య

**- మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి**

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త*



గ్రూప్ 1 పరీక్షను వాయిదా వేయాలని, జీవో.నెం.29 సరాజశాంతియుతంగా హైద్రాబాద్‌లోని అశోక నగర్‌లో నిరసన తెలుపుతున్న నిరుద్యోగ గ్రూప్ 1 పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం అమానుషం, దారుణమైన చర్య అని మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల కోసం ఉద్యమించడం ప్రజాస్వామ ్య దేశంలో తప్పుగా నేరంగా చూస్తూ కాం గ్రెస్ ప్రభుత్వం పోలీసుల ద్వారా విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సహించరాని విషయమన్నారు. ఎన్నికల ముందు కా ంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ ద్వారా అబద్దపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కి విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుకో వడం సరైన విధానం కాదన్నారు. ప్రభుత్వం గ్రూప్ ౧.

# ఘనంగా శ్రీవిష్ణుసహస్రనామపారాయణములు

*మేళ్లచెరువు అక్టోబర్ 19 ప్రభాతవార్త*

శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమా ల్లో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచారు ్యలు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదేవా చార్యులు, జ్యోష్యుల శ్రీ రామచ ంద్రమూర్తి, బొర్ర రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలి

**తుంగతుర్తి 19 ప్రభాతవార్త**

వానకాలం పంటకు రైతు భరోసా ఇవ్వమని చెప్పిన వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎకరానికి 7500 రూపాయలు ఒక పంటకు ఇస్తామని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడు ఖరీఫ్ పంటకు ఇవ్వడం కుదరదని రబి పంటకు సబ్ కమిటీ రిపోర్ట్ వచ్చిన తర్వాత ఇస్తామని మంత్రి చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎద్దేడిచిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం ఎంతకాలం కొనసాగదని ప్రభుత్వానికి ప్రభుత్వానికి రైతు ఉసురు తప్పక తగులుతుందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాల్సిన



బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇలాంటి మోసపూరిత అబద్దాల కోరు ప్రభుత్వానికి పుట్టగతులేల్లేకుండా చేయాలని ప్రజలను, రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను చూసి విద్యార్థుల కంటతడి

**తుంగతుర్తి 19 ప్రభాతవార్త**



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను చూసి విద్యార్థులు కంటతడి పెట్టిన సంఘటన తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. శనివారం వెంపటి ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరు వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమేనని అన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసిన మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు భీమనపల్లి శ్రీనివాస్, పాలకూరి జ్యోతిలను చూసి మా పాఠశాలను వదిలి వెళ్లకూడదని విద్యార్థులు కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, నవీన్, భవాని, అనిల్‌కుమార్, విక్రమ్, రమాదేవి, మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో డిటిఎఫ్ ముందంజ

**తుంగతుర్తి 19 ప్రభాతవార్త**





ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ముందు వరుసలో ఉంటుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎం.డి.సిద్దిక్ భాష, బి.మంగు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంఆర్సి భవనంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేసి పిఆర్‌సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కచ్చిగల్ల నవీన్‌ప్రసాద్, కార్యదర్శిగా భీమరాజు వెంకటమల్లు, ఉపాధ్యక్షులుగా కోటయ్య, పి.వాణి, నరేందర్, కార్యదర్శులుగా సుజాత, ఎం.ఏ.హకీం, సతీష్, సుధాకర్, కోశాధికారిగా ఎం.వెంకన్న, జిల్లా కౌన్సిలర్లుగా మధు, వెంకట్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.

## లింగయ్యకు నివాళులు అర్పించిన నాయకులు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన యనమల్ల లింగయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు.మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులు అర్పించిన వారిలో చింతపల్లి బయ్యన్న, మాదాసు నరసింహ, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, ఉన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల మరియు కుక్క నాయక్ తండా గ్రామంలో సెర్ప్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ హరిప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలు లేకుండా శుభ్రం చేసుకొని తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చెప్పారు. ప్రభుత్వం ఈ వానకాలం సీజన్‌లో సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రూ.2320, బి గ్రేడ్ రూ.2300 చెల్లిస్తుందని అలాగే సన్నరకం ధాన్యానికి బోనస్‌గా రూ.500 ఇస్తుందని చెప్పారు. దొడ్డురకం ధాన్యానికి యధావిధిగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మధుసుధన్, సిసి ఇద్దయ్య, ప్రేమ్‌చంద్, రామోజీ, లక్ష్మణ్, మల్లేష్, కృష్ణ, నరసింహ, యాదగిరి, మహిళ సంఘం నాయకురాళ్లు, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నాగారం 19 ప్రభాతవార్త**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం శోభరాణి అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని నాగారం బంగ్లా, ఈటూరు, ఫణిగిరి, మామిడిపల్లి, పేరబోయినగూడెం గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి సైదమ్మ, విజయ, వెంకటమ్మ, దానమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు సబ్ -రిజ్ట్రిసార్ కార్యాలయాన్ని తరలించవద్దు

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ సబ్ – రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. శనివారం మోత్కూరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఇక్కడి నుంచి తరలించే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, రియల్ వ్యాపారుల సంఘం మండల అధ్యక్షులు మహ్మద్ అలీ, వివిధ సంఘాల నాయకులు, కారుపోతుల వెంకన్న, జంగ శ్రీనివాస్, మహ్మద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.







## వ్యాధి నిరోధక టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో నిర్వహించిన జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఆరోగ్య సిబ్బంది నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రమం తప్పకుండా గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకొని డాక్టర్లు అందించే సలహాలు, సూచనలు పాటించి ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, కలమ్మ, బేబి, ధనమ్మ, దాసరమ్మ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## పాదయాత్రకు మద్దతుగా పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాల మహా పాదయాత్ర కరపత్రాన్ని



ఆవిష్కరించారు. మాల మహానాడు మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేది నుండి తెలంగాణ జిల్లాలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ భద్రాచలంలో ప్రారంభించి చేపడుతున్న మాలల పాదయాత్రకు తుంగతుర్తి నియోజకవర్గ మాలలు మాల సోదరులు, సోదరీమణులందరు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై ఈ మహా పాదయాత్రకు సంఘీభావం తెలిపి పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మాల జాతి కోసం తన జాతిని ఐక్యం చేయడం కొరకు తీసుకున్న పాదయాత్ర నిర్ణయం సాహసోపేతమైనదని యువకుడు, ఉత్సాహవంతుడు, దమ్ము, ధైర్యం ఉన్న వ్యక్తి మన వాళ్లందరు బాసటగా నిలిచి తన అడుగు మన అడుగు బలాన్ని ఇచ్చి ఉత్సాహాన్ని మనమందరం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంట సందీప్, ఉదయ్, మద్దెల ప్రభుదాస్, దాసరి ప్రకాష్, గంట యాకుబ్, గడ్డి దిలీప్, జాన్ నరసయ్య, రవి, జీవి, ప్రశాంత్, చిరంజీవి, అనిల్, వెంకన్న, మణికుమార్, శేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌రావును పరామర్శించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే

**తిరుమలగిరి 19 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ వాస్తవ్యులు నెమురుగొమ్ముల శ్రీధర్‌రావు సతీమణి కీ.శే.రజిత ఇటీవలే మృతి చెందగా శనివారం వారి స్వగ్రామంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి. ఎమ్మెల్యే వెంట టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, ఇ.వి.శ్రీనివాస్‌రావు, సునిల్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.



## మార్కెట్ చైర్మన్‌ను సన్మానించిన సాయిమందిరం కమిటీ

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 19:**



హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిని, డైరెక్టర్లు వీరమళ్ల శ్రీనివాస్, చిట్టిపోలు యశ్వంత్‌లను హాలియా సాయిమందిరం కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తెలపోలు శేఖర్, రైస్‌మిల్లర్స్ గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మిట్టపల్లి వాసులు, రేపాల వెంకన్న, సంతోష్, మంచికొండ ప్రభాకర్, అరవింద్, వెంపటి శ్రీనివాస్, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్, బోట్నీ ఉపాధ్యాయులను నియమించాలి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 19:**




హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్, బోట్నీ ఉపాధ్యాయులను వెంటనే నియమించాలని ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేస్‌లు కోరారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కళాశాల ప్రారంభమై సుమారు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు మ్యాథ్స్, బోట్నీ చెప్పడానికి ఉపాధ్యాయులు లేకపోవడం గమనార్హమన్నారు. పేద, మధ్య తరగతి చదువుకునే ప్రభుత్వ కళాశాలలో ఉపాధ్యాయులు లోటు ఉంటే వాళ్ల విద్యను ఎలా కొనసాగించాలన్నారు. వెంటనే మ్యాథ్స్, బోటనీకి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనుముల మండల కార్యదర్శి అలేటి చందు, హాలియా టౌన్ అధ్యక్షులు వర్షిత్, వరప్రసాద్, గోపి పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్లాసులు, ప్లేట్లు పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 19:**



అనుముల మండలం పంగవానికుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అహ్మద్ సహాయంతో ప్లేట్లు, గ్లాసులను అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ యాదమ్మ, ఉపాధ్యాయులు శిరీష, సీఆర్‌పీ గోవిందు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వాటర్‌మెన్ శిక్షణా శిబిరాలు

**బీబీనగర్, అక్టోబర్ 19 పభాతవార్త** గ్రామాల్లో మంచినీటి సరఫరా కోసం గ్రామ సిబ్బంది, వాటర్ మెన్‌లకు కల్పిస్తున్న అవగాహణ సదస్సులు శనివారం నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ప్లంబింగ్‌పై అవగాహణ కల్పించారు. పైప్‌లైన్ లీకేజిలు ఎలా అరికట్టాలో అవగాహన కల్పించారు. ముగింపు సందర్భంగా వారికి సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, డిఈఈ పి.ప్రశాంత్‌కుమార్, ఎఈఈ పి.రవికిరణ్, ఎఈఈ స్వాతి తదితరులున్నారు.



## ఐటిఐలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**డిండి,అక్టోబర్ 18,ప్రభాతవార్త** ప్రభుత్వ ఐ.టి.ఐ డిండిలోని వివిధ కొత్త అడ్వాన్స్ కోర్సులలో సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ వి.రాధాకృష్ణ తెలిపారు. మ్యాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్ సిఎన్సి మెసినింగ్ టెక్నిషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కొత్త అడ్వాన్స్ ట్రేడ్ల యందు ఆరవ వాక్ ఇన్ అడ్మిషన్ సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వి. రాధా కృష్ణ కోరారు. అభ్యర్థులు కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు వివిధ ఫేజులలో దరఖాస్తు చేసి సీటు రాని వారు రిజిస్ట్రేషన్ ఫారంతోపాటు అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 30వ తేదీ వరకు ఆరవ వాక్ ఇన్ అడ్మిషనకీ కౌన్సెల్లింగ్ కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. అడ్మిషన్ ప్రక్రియ మొత్తము రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశాను సారము మెరిట్ ప్రకారము నిర్వహించబడుతుందన్నారు.

## బదిలీపై వెళుతున్న లైన్‌మెన్‌కు సన్మానం

**చింతపల్లి,19అక్టోబర్,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం తీదేడు(వెంకటంపేట) గ్రామ విద్యుత్ లైన్‌మెన్ వడ్లకొండ యాదయ్య బదిలీపై వెళుతున్న సందర్భంగా శనివారం తీదేడు గ్రామ ప్రజలు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్‌లు మాట్లాడుతూ లైన్‌మెన్ యాదయ్య తీదేడు సబ్ స్టేషన్ పరిధిలో 20 సంవత్సరాలు పని చేసి ప్రజల మన్ననలను పొందారన్నారు. ప్రజలందరితో కలిసిమెలిసి ఉండి పనులు చేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ కలుపుకొని ఉండేవారని ఆయన బదిలీపై వెళ్లడం విచారకరమన్నారు.తొలుత లైన్‌మెన్‌ను గ్రామ ప్రజలు, విద్యుత్ సిబ్బంది సన్మానించారు.ఈ కార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్,రమవత్ శ్రీనివాస్ నాయక్, గంటల చంద్రమౌళి,మెండె రాములు, విద్యుత్ సిబ్బంది శ్రీను ,నరేష్,సరస్వతి,సర్వర్,లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 19:**



ఫర్టిలైజర్స్ యజమాన్యాలు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హాలియా డివిజన్ వ్యవసాయాధికారి వెంకట రవీందర్, అనుముల మండల వ్యవసాయాధికారి సరితలు అన్నారు. శనివారం హాలియాలోని పలు పురుగు మందుల షాపులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా డీలర్స్ యొక్క స్టాకు వివరాలు, రిజిస్టర్‌లు, పీసీలు, ఇన్వాయిస్‌లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రయ విక్రయాలు జరపాలని, రైతులకు బిల్లులు తప్పకుండా ఇవ్వాలని,స్టాక్ వివరాలను మెయిన్‌టెన్ చేయాలని డీలర్లకు సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట వ్యవసాయ సిబ్బంది, డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెరుకు లింగం గౌడ్ జన్మదిన వేడుకలు

**మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త:**బిఆర్ఎస్ జిల్లా నాయకులు,శివన్నగూడ మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని ఎల్ఎంజి కన్వెషన్ హాల్లో పార్టీలకు అతీతంగా పలు పార్టీల మండల నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ వైస్ ఎంపిఇప కట్కూరి వెంకటేష్‌గౌడ్, పాక్స్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్,గౌడ సంఘం మండల అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి పందుల రాములుగౌడ్ ,కుక్కడపు ముత్యాలు గౌడ్,బీజెపి నాయకులు శ్రీనివాస్‌రావు, ఎల్ఎంజి కన్వెన్షన్ యజమాని లింగం గౌడ్,పల్లె యాదయ్య, కొంపల్లి నాగరాజు గౌడ్,గునిగంటి యాదయ్య,నాయకులు సుంకరి మల్లేష్ గౌడ్,రాజేశ్వర్‌రెడ్డి,లసవంగి భిక్షం,హుస్సేన్, సిరిపంగి శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొని శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వదేశీ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**చండూరు,19అక్టోబర్,ప్రభాతవార్త:**



ఈ నెల 23నుండి 27వ తేదీ వరకు పీపుల్స్ ప్లాజా నెక్లెస్ రోడ్ హైద్రాబాద్‌నందు నిర్వహించే స్వదేశీ మేళా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకటరెడ్డి కోరారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ స్వదేశీమేళా కార్యక్రమంలో చేనేత, స్వర్ణ కళాకారులు, ఫర్నీచర్ వస్తువులు, ఇత్తడి,మట్టి పాత్రలు తదితర అనేక రకాల స్వదేశీ కుటీర ఉత్పత్తులు ప్రదర్శించబడతాయని తెలిపారు.స్వదేశీ వారసత్వ కళలు, ఎన్నో రకాల ఉత్పత్తులు సందర్శకులను కనువిందు చేసే ఇంతటి గొప్ప కార్యక్రమంలో అందరూ పాల్గొని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా కాసాల పేర్కొన్నారు.

## గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయాలి

**కోదాడ ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తొలి నుంచి సేవలందించే వారికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు న్యాయం చేస్తున్నారని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా నియామకమైన సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రామారావు మొదటి నుంచి పార్టీ కోసం నిరంతరం కృషి చేశాడని, వారి సేవలను గుర్తించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి న్యాయం చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా జిల్లాలో ఉన్న అన్ని గ్రంధాలయాలతో పాటు కోదాడ గ్రంధాలయాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వంటి పులి వెంకటేష్, చందు నాగేశ్వరరావు, నెమ్మాది దేవమణి, లైటింగ్ ప్రసాద్, షాకా మోహినిద్దీన్, వేల్పాద్రి, సైదిబాబు, మైలారి శెట్టి భాస్కర్, ముస్తఫా, వంటి పులి శ్రీను, మేకపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టాలి

**చౌటుప్పల్, అక్టోబర్ 19 పభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టడం లో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు రక్షణ కల్పించాలన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా సహాయ కార్యదర్శి గరిశె శేఖర్, భజరంగ్‌దళ్ మండల కన్వీనర్ ప్రేమ్‌కుమార్, బిజెపి పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, రోహిత్, శివశంకర్, పవన్, సురజ్‌కుమార్ తదితరులున్నారు.

## ఈ ద్విచక్రవాహనం ఎవరిది ..ఏమయినట్టు...

**మర్రిగూడ,19అక్టోబర్,ప్రభాతవార్త:** గత నాలుగైదు రోజులుగా రోడ్డుపైనే పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్రవాహనం ఎవరిది ..పోలీసులకు ఫిర్యాదు చేసిన కొద్ది సమయంలోనే మాయం అవడంపై మండలంలోని ప్రజల్లో ఉత్కంఠత లేపింది.ఏపి 29బి ఎల్ 5065 నెంబర్‌గల డిస్కవరీ బైక్ గత నాలుగు ఐదు రోజులుగా మర్రిగూడ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో స్టేషన్‌కు వంద కిలోమీటర్ల సమీపంలో కాలువ గట్టుకు దగ్గరగా రోడ్డు పక్కన పార్క్ చేసి ఉంది.ప్రయాణికులు, ఈ దగ్గరలో ఉన్న పనిచేసేవారు అనుమానాస్పదంతో శనివారం మర్రిగూడ పోలీసులకు సమాచారం అందించారు.కాగా పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించిన రెండు గంటల వ్యవధిలోనే వాహనం అక్కడి నుండి మాయమవడం పలువురిని ఆశ్చర్యపరిచింది.కొంతమంది గొర్ల కాపరులను అడగగా ఇద్దరు ఆడ,మగ వ్యక్తులు వచ్చి వాహనాన్ని నెట్టు కుంటూ తీసుకెళ్లారని సమాధానమిచ్చారు.దీనిపై పోలీసులుగాని, సంబందిత వ్యక్తులనుండి ఎలాంటి పూర్తి సమాచారం ఇవ్వక పోవడం గమనార్హం.

# అస్తవ్యస్త పనులతో ప్రమాదాలు

**ఇష్టానుసారంగా తవ్వకాలు**

**గుంతలు పూడ్చకుండా రోడ్డు మరమ్మత్తులు**

**రోడ్డు బాగు చేస్తున్నడంతో దుమ్ములేస్తున్న పట్టించుకోని కాంట్రాక్టర్లు**

**నీళ్లు చల్లకుండా రోడ్డు పనులు**

**నాసిరకంగా మోరీలు**

**రోడ్డునే రీసైక్లింగ్ చేస్తున్న కాంట్రాక్టర్**

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల్లో నాసిరకంగా పనులు చేస్తున్నారు. అదే కాకుండా కొన్నిచోట్ల రేగడి బురద ఉన్న రేగడి బురద తీయకుండా దానిపైనే మొరం పోస్తూ రోడ్డు వేస్తున్నారు. వీటిని పరిరక్షించడానికి అక్కడ నేషనల్ హైవే అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టు వారు ఇష్టానుసారంగా రోడ్లు పోస్తున్నారని ఇక్కడి గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేకాకుండా రోడ్డుకు ఇరువైపులా మోరీలు చేపడుతుండడంతో నాసిరకం సిమెంట్‌తో నాణ్యత లేకుండా మోరీలు నచ్చినట్టు చేస్తున్నారు. వేసిన మోరీలు కొన్నిచోట్ల కూలిపోయిన సంఘటన కూడా చోటు చేసుకున్నాయి. నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల కోసం 100 ఫీట్లు ఉండవలసి ఉండగా రోడ్డు మధ్యలో నుండి అటు 50 ఫీట్లు ఇటు 50 ఫీట్లు తీయవలసి ఉన్నప్పటికి కొన్నిచోట్ల 50 ఫీట్ల కంటే తక్కువలోనే మోరీలు పోస్తున్నారని ఇదేమిటని ప్రశ్నిస్తే ఇది ఇలాగనే చేస్తామని కాంట్రాక్టర్ వాళ్లు చెప్పుతున్నారని ఇక్కడ ప్రజలు చెప్పుతున్నారు. అదేకాకుండా నెలలకొద్ది ఇండ్ల ముందు మోరీలు తీసి ఉండడంతో ఇండ్లకు పోవడానికి రావడానికి ఇబ్బందులు కలుగుతున్నాయని ఇంటి యజమానులు చెప్పుతున్నారు. ఇంటి యజమానులు రోడ్డు విస్తరణ పనులపై మోరీలపై మట్టి పూడ్చాలంటే ఎవరికి చెప్పాలో ఏమి చేయాలో తోచక అయోమయస్థితిలో ఉన్నామని ప్రజలు చెప్పుతున్నారు. నెలలు గడుస్తున్న రోడ్డు పనులు కాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు చెప్పుతున్నారు. అదేకాకుండా తీసిన మట్టిని మరలా పోస్తూ రోడ్డును గట్టి వరకు తీయకుండా వారి ఇష్టానుసారంగా పోస్తూ చౌడు బంక మట్టి పోయడం వల్ల రోడ్డు తొందరగా పాడయ్యే అవకాశం ఉందని ఇక్కడ ప్రజలు చెబుతున్నారు. ఇలాంటి మొరాలతో పనిచేయడం వల్ల పది సంవత్సరాలు ఉండవలసిన రోడ్డు నాలుగు సంవత్సరాలకే పాడవుతుందని నాసిరకం కాకుండా మంచిగా పనులు చేయాలని ఇలాంటి మొరంతో రోడ్డుకు పోయడం వల్ల భవిష్యత్తులో ఈ రోడ్డు తొందరగా కొట్టుకుపోయే పరిస్థితి ఎదురవుతుందని ప్రజలు చెప్పుతున్నారు. వలిగొండ నుండి తొర్రూర్ హైవే రోడ్డు విస్తరణ పనులలో ఎక్కడికక్కడ గుంతలు తీసి వదిలేయడంతో ఇష్టం వచ్చిన చోట గుంతలు తీయడంతో అదే కాకుండా రోడ్డుపై కంకర కుప్పలు పోయడంతో సమయానుకూలంగా కంకరను పేర్చకా పోవడంతో తిరుమలగిరి వద్ద ప్రమాదాలకు గురై ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారని ఇక్కడ గ్రామాల ప్రజలు చెప్పుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రోడ్డు రోడ్డు విస్తరణ పనులు కాంట్రాక్టర్లు వారి ఇష్టం వచ్చినట్టు పనులు చేయడంతో నాసిరకం పనులు కావడంతో త్వరలోనే పాడయ్యే అవకాశం ఉందని ఇక్కడ ప్రజలు చెప్పుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ నాసిరకం పనులు కాకుండా నాణ్యమైన పనులు చేయించాలని నేషనల్ హైవే అథారిటీస్ అధికారులను ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ రోడ్డునే రీసైక్లింగ్ చేయడం వల్ల కాంట్రాక్టర్‌కు ఎక్కువగా లాభం వస్తుందని అదేకాకుండా చాలా చోట్ల రీసైక్లింగ్‌తోనే రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. చౌళ్లరామారం, చిర్రగూడూర్, అనంతారం గ్రామాల మధ్య ఇప్పటికి రోడ్లనఉ ఇరువైపులా పనులన్ని అలాగనే పెట్టడం వల్ల ఆ గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలగిరి క్రాస్‌రోడ్డు సమీపాన కొన్నిచోట్ల మోరీలకు గుంతలు తీసి వదిలేయడంతో ఇంటి యజమానులు ఇబ్బందులు పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని కాంట్రాక్టర్లు ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో తెలియక అయోమయస్థితిలో ఉన్నారన్నారు. కొన్నిచోట్ల మోరీల వద్ద పై ఓవర్‌లో సరైన నాణ్యత లేకపోవడంతో త్వరలోనే కుంగిపోయే అవకాశం ఉన్న వాటిని పర్యవేక్షణ చేసే అధికారులు లేకపోవడం వల్ల కాంట్రాక్టర్ వారు ఇష్టానుసారంగా చేస్తున్నారని ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటీ అధికారులను పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇక్కడ గ్రామ ప్రజలు కోరుతున్నారు. నాసిరకం రోడ్డు విస్తరణపై నేషనల్ హైవే ఎస్ఈ వివరణ కోరగా ఫోన్ నేషనల్ హైవే డిఈతో మాట్లాడి చెప్పుతానని ఆయన సమాధానం ఇచ్చారు.









## చర్చలతో హమాలీలు, ఖరీదుదారుల సమస్య పరిష్కారం

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*

తిరుమలగిరి మార్కెట్‌లో హమాలీలకు, ఖరీదుదారులకు ఏర్పడిన గొడవ చర్చలతో శనివారం పరిష్కారమైంది. గత నాలుగు రోజులుగా తలెత్తిన ఇద్దరి మధ్య ఉన్న గన్ని బ్యాగుల సమస్యతో మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు నిలిచిపోయింది. ఖరీదుదారులు, సిల్క్ బస్తాలు లోడ్ చేయాలని హమాలీలు సిల్క్ బస్తాలలో ఇబ్బందులు ఎదురవుతాయని గన్ని బ్యాగులే కావాలని ఇద్దరి మధ్య సమస్య తలెత్తడంతో నాలుగు రోజులుగా మార్కెట్‌లో రైతుల ధాన్యం కొనుగోలు ఉండడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారు. జిల్లా డిఎం సంతోష్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మార్కెట్ గెస్ట్ హౌస్‌లో హమాలీలు ఖరీదుదారులను కూర్చోబెట్టి చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించారు. ఖరీదుదారులు వందకు 20 శాతం సిల్క్ బస్తాలు 80 శాతం గన్ని బస్తాలు ఇస్తామని చెప్పడంతో ఇద్దరి మధ్య గొడవకు దారితీసిన సమస్య కొలిక్కి రావడంతో నేటితో హమాలీ, ఖరీదుదారుల సమస్య పరిష్కారమైంది. సోమవారం నుండి యధావిధిగా మార్కెట్ కార్యకలాపాలు నిర్వహిస్తారని రైతుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని డిఎం.సంతోష్ చెప్పారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన మార్కెట్ కార్యదర్శి శ్రీధర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, పిఎసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, కార్మికుల సంఘం గౌరవాధ్యక్షులు గాజుల శ్రీనివాస్, నరసింహారెడ్డి, పాలేపు లక్ష్మయ్య, సుధాకర్, సామ ఆంజనేయులు, ఉపేందర్, ఖరీదుదారులు, హమాలి నాయకులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సక్రమ వెంచర్ల కంటే అక్రమాలే ఎక్కువ

**-మోసం చేసి అమాయకుల నుండి**

**డబ్బులు దండుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు**

**-పలుకోట్ల ఒకే ప్లాట్‌కు డబుల్, త్రిబుల్ రిజిస్ట్రేషన్లు**

**-నామమాత్రపు స్పందనతో**

**చేతులు దులుపుకుంటున్న అధికారులు**

**-కోట్ల రూపాయలు నష్టపోయిన అమాయక ప్రజలు**

*రాజాపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త :*

మండలంలో సక్రమ వెంచర్ల కంటే అక్రమ వెంచర్లే ఎక్కువగా ఉన్నాయి. దీంతో బ్రోకర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోట్లు గడించారు. అమాయక పేద ప్రజలు కోట్ల రూపాయల్లో నష్టపోయారు. రాజాపేట మండలంలో గత కొంత కాలం నుండి రియల్ మాఫియా పేద వాడి సొంతింటి కలను అడ్డుపెట్టుకొని కోట్లు గడించారు. రెవెన్యూ అధికారుల, గ్రామపంచాయతీ కార్యదర్శుల అండదండలతో ఈ అక్రమ దందా సులువైపోయింది. గత ప్రభుత్వ హయంలో యాదగిరిగుట్ట అభివృద్ధి ఎకరంలో భాగంగా జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న, యాదగిరిగుట్టకు చెంతన ఉండడంతో రియల్ ఎస్టేట్ దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లింది. దీంతో సుమారు 1500 ఎకరాల్లో 55 వెంచర్లు వెలిశాయి. ఇందులో వేళ్ళ మీద లెక్కపెట్టే విధంగా కేవలం 10 లోపు వెంచర్లు మాత్రమే పూర్తి నిబంధనలతో ఉండగా మిగతా వెంచర్లన్నీ అటు ప్రభుత్వానికి, ఇటు అమాయక ప్రజలను మోసం చేసే విధంగా నడుస్తున్నాయి. కొందరి అధికారుల నిర్లక్ష్యం, లంచగొండితనం కారణంగా అధిక సంఖ్యలో అక్రమ వెంచర్లు వెలిశాయి. కల్వపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని వెంచర్ నిర్మాణం చెరువు శిఖం భూమిలో జరిగినట్టు గతంలో ఫిర్యాదులు కూడా వచ్చాయి. ఇలా అడ్డగోలు వెంచర్ల నిర్మాణాలపై ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపి పేద ప్రజలకు న్యాయం చేసి, దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## యాదాద్రి కొండపైకి ఫిట్నెస్ లేని ఆర్టీసీ బస్సుల్లో భక్తుల ప్రయాణం

**-ఘాట్ రోడ్లో మొరాయిస్తున్న ఆర్టీసీ బస్సులు**

**-ప్రమాదపు అంచుల్లో ప్రయాణిస్తున్న భక్తులు**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులు యాదాద్రికి చేరుకున్న తర్వాత కొండ కింద బస్టాండ్‌లో బస్సులో ఎక్కి కొండపైకి వచ్చి స్వామివారి దర్శనం చేసుకునే క్రమంలో భక్తులకు తప్పని కష్టాలు.. వివరాల్లోకి వెళితే కొండపైకి భక్తులని తీసుకువెళ్లే ఆర్టీసీ బస్సుల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా నడపకపోవడంతో కొండపైకి వెళ్లే బస్సుల్లో, కొండ కిందకు వెళ్లే బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణం చేస్తుండడంతో ఘాట్రోడ్లో బస్సులు ప్రమాదపు అంచులు నడుపుతున్నారు. ఒక బస్సులో 30 మంది ప్రయాణించాల్సి ఉండగా భక్తులు ఎక్కువగా ఉన్న సమయాల్లో ఒక్కో బస్సులో సుమారు 40 నుంచి 50 మంది వరకు ప్రయాణించడంతో ఓవర్ లోడ్ కారణాల వలన కమాన్ పట్టీలు విరిపోవడం బస్సు ఒకే వైపుకు వంగి ప్రయాణించడం జరుగుతుంది. మారీ ముఖ్యంగా భక్తులు ఫుట్ బోర్డు చేస్తూ ప్రయాణించడంతో ఏ సమయంలో ఏం జరుగుతుందో అని భక్తులు భయపడుతూ ప్రయాణిస్తుంటారు.. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు కొండపైకి వెళ్లే సమయంలో కొండ కిందకు వెళ్లే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ బస్సులు పూర్తి ఫిట్నెస్ ఉండే విధంగా చూసుకోవడంతో పాటు పరిమితికి మించకుండా భక్తులనీ ఆర్టీసీ బస్సుల్లో తీసుకు వెళ్లే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు...

**-యాదగిరిగుట్ట ఆర్టీసీ డీఎం వివరణ:**

---------------------------

యాదాద్రిలో కొండపైకి నడుపుతున్న ఆర్టీసీ బస్సుల ఫిట్నెస్, కొండపైకి ఓవర్ లోడ్‌తో వెళ్తున్న బస్సుల సమాచారం కోసం ఆర్టీసీ డీఎం వివరణ కోరగా నిరాకరించిన ఆర్టీసీ డీఎం...

